వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 05 జనవరి 2024


## పెన్షన్‌పెంపు ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

బద్వేలు, జనవరి4 (ప్రభాతవార్త )



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పెన్షన్ రూ.3వేలు పెంచుతూ వైఎస్సార్ పెన్షన్ కానుకను ప్రవేశ పెట్టిన విషయం తెలసిందే. కాగా 3 వేల రూపాయల పెన్షన్ పెంపు కార్యక్రమాన్ని బి.కోడూరు మండలం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహిం చారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రజల అభివృద్దే ద్యేయంగా పనిచేసే ముఖ్యమంత్రి మనకు ఉండడం గర్వకారణమన్నారు. ఇలాం టి ముఖ్యమంత్రిని త్వరలో జరగబోయే ఎన్నికలలో మరళా గెలిపించుకోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆదిత్యనాద్ రెడ్డి, జడ్పీటీసీ దావీద్, ఎంపీపీ చెన్నమ్మ, రామక్రిష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సర్పం చ్ మునిరెడ్డి పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మైదుకూరు జనవరి 4,ప్రభాత వార్త



మైదుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ క్రీడా ఉపాధ్యాయునిగా, సాహితివేత్తగా, ఉపా ధ్యాయ సంఘనేతలుగా గుర్తింపు పొంది, ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు అందుకున్న 5మంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు గురువారం పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం.రమాదేవి అధ్యక్ష తన ఘన సన్మానం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతులైన ఆవుల శ్రీనివాసులు, ఎం.మునెయ్య, యోగివేమన విశ్వ విద్యాలయంలో తనసాయిత్యం పరిశోధనాంశంగా ఎంపిక కాబడిన రచయిత తవ్వా వోబుళ రెడ్డి,జిల్లా ఆర్థిక కార్యదర్శిగా గోశెట్టి రామమోహన్,క్రీడారంగంలో పాఠశాల విద్యార్తులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎంపిక చెయడానికి కృషి చెసిన వి.చంద్రా వతిలను ఈ సంధర్బంగా దుశ్శాలువలతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కె.ఆనందరావు తోటి ఉపాధ్యాయుని, ఉపా ధ్యాయులు పాల్గోన్నారు.

### ఆ అధికారులకు....

# ఆయన చెప్పిందే వేదం



ఓబులవారిపల్లె, జనవరి 4, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పేదలంటే ఎంతో మక్కువ. కానీ రాష్ట్రంలో ఏ జిల్లాలు, ఏ మండలాలు ఎలా ఉన్నాయో ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో తెలియదు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లోని అధికార పార్టీ మండల కన్వీనర్లు చెప్పిందే రామ కథ. అదే అధికారులకు అవినీతి తంతు కథ. నియోజకవర్గంలో ఉన్న ప్రజా ప్రతినిధులు- ప్రభుత్వ శాఖల అధికారులకు ఏమి ఆదేశాలిచ్చారో ఏ పార్టీ నాయకున్ని దత్త పుత్రున్ని చేసి అప్పగించి అధికారులకు అప్పచెప్పారో తెలియదు కానీ మండలాల్లోని రెవెన్యూ కార్యాలయం, ఎంపీడీవో పోలీసు స్టేషన్ ప్రధాన కార్యాలయాల అధికారులతో పాటు ఆదాయ వనరులుండే శాఖల అధికారులు కూడా వీరికి దాసోహం అనడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ మండలాలను ఏలే నాయకులకు ఈ ప్రధాన శాఖలతో పాటు ఆదాయ వనరులిచ్చే ఉపాధి హౌసింగ్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ వంటి శాఖల అధికారులు పనులు చేయకుండానే బిల్లులు అందించడం ప్రధాన శాఖల అధికారులు నెల నెలా వచ్చిన ఆదాయంలో 60శాతం వరకు ఈ మండలాల్లో ఉండే ఛోటా, మోటా నాయకులకు ముట్టచెప్పినట్లు కూడా సమాచారం జోరందుకుంటోంది. ఇదంతా ఆ నాయకులు కార్యాలయంలోకి వచ్చినప్పుడు అధికారులు హోదాను కూడా మరిచి అన్న వచ్చాడని లేచి నిలబడి ఒంగి దండాలు పెట్టి రాచమర్యాదలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరు కార్యాలయంలో ఉన్నంత వరకు గంట, రెండు గంటలు కానీ వారు వెళ్లే వరకు ఆ అధికారులు ఎవరినీ లోపలికి రానివ్వకుండా ఎవరి సమస్యలూ పట్టించుకోరు. అవసరమైతే అందరిని బయటకు పంపి తలుపులు వేసుకొని అన్నతో సంప్రదింపులు జరపడం ప్రజాస్వామ్యంలోని అధికారుల తీరు ఆంగ్లేయుల పాలనను తలపిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నాయకులకు నెల రోజుల పాటు వచ్చే కార్యాలయాల 60శాతం ఆదాయాన్ని ముద్ర ముదుపుగా మూడో కంటికి తెలియకుండా అందజేస్తున్నట్లు సమాచారం. ఇంత నమ్మకంతో ఆ నాయకులకు ఒంగి ఒంగి తండాలు పెట్టి ఆదా యాన్ని ఇస్తూ వారిపై నమ్మకం లేక నాయకునికి సంబంధించిన కొంత మందిని అధికారులపై నిఘా పెట్టి కార్యాలయాలపై డేగకన్ను వేసి ఉంచడం మరీ దారుణంగా ఉన్నట్లు విమర్శలున్నాయి. ఇదంతా అన్నలు బయటకు వెళ్లగానే అన్నల పట్ల అధికారులు వ్యవహరిస్తున్న వ్యతిరేక బాధలే బయటకు పొక్కడం విశేసంగా ఉంది. ఇదిలా ఉంటే ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు, పుల్లంపేట, పెనగలూరు, చిట్వేలి, కోడూరు మండలాల్లో నాయకులు చేస్తున్న భూ దందాలు అంతా ఇంతా కాదు. వీరి అక్రమ ఆదాయ వనరులకు ఈ అధికారి అవినీతే నిదర్శనం. ఇవి బట్ట బయలు అయితే అక్రమార్కులైన అన్నలు బాగానే ఉంటారు కానీ వీరికి అక్రమంగా తోచిపెట్టిన అధికారుల పరిస్థితి ఏమవుతుందో వేచి చూడాలి.

### బద్వేలులో

# కలకలం రేపిన జంట హత్యలు





బద్వేలు, జనవరి4 (ప్రభాతవార్త )

బద్వేలు పట్టణంలో జంట హత్యలు కలకలం రేపాయి. పట్టపగలు నడిరోడ్డు మీద ఇరువురి దారుణహత్య పట్టణ ప్రజలను కలిచివేసింది. చిన్నపాటి గొడవ చిలికిచిలికి గాలివానలా మారి హత్యకు దారితీసే పరిస్తితి ఏర్పడింది. బద్వేలు పట్టణంలోని సుమిత్రానగర్‌కు చెందిన లకిడి విజయభాస్కర్, వారి కుమారులు ప్రమోద్, తనుష్‌లు గాంధీనగర్‌కు చెందిన ప్రశాంత్, సాయికుమార్ ల మధ్య డిసెంబర్ 31వ తేదిన చిన్న పాటి గొడవ చోటు చేసుకుంది. అప్పటినుంచి ఇరువురి మధ్య గొడవ జరుగుతూ వచ్చేది. గురువారం మార్కెట్‌యార్డు వద్ద లకిడి విజయభాస్కర్ కుమారుడైన ప్రమోద్, తనుష్‌ను ప్రశాంత , సాయికుమార్‌గొడవ పడినట్లు సమాచారం. అప్పటికే ప్రశాంత్, సాయికుమార్ మద్యం మత్తులో ఉన్నట్లు వీడియోల ద్వారా తెలుస్తోంది. ఎలాగైన గొడవ జరుగుతుందని భావించి కత్తితో ప్రశాంత్, సాయికుమార్ మాటేసినట్లు సమాచారం. ఈ విషయం తెలసి మనస్తాపానికి గురైన ఇరువురు తండ్రి లకిడి విజయభాస్కర్‌కు సమాచారం తెలపడంతో మధ్యాహ్న సమయంలో ప్రశాంత్, సాయికుమార్లను ఎరుకల వీదిఎదురుగా ఉన్న టీ బంక్ వద్ద ఉండగా లకిడి విజయభాస్కర్ వారి కుమారుల తో ఆటోలో అక్కడికి చేరుకుని గొడవ పడ్డారు. ముందుగానే పథకం ప్రకారం గొడవ జరుగుతుందని భావించిన ప్రశాంత్, సాయికుమార్ తన కుమారుల దాడిని ప్రశ్నించేందుకు వచ్చిన లకిడి విజయభాస్కర్ వారి కుమారులు, ప్రశాంత్, సాయి కుమార్ మధ్య కొద్దిసేపు వాగ్వివాదం నెలకొంది. ఈ ఘర్షణలో లకిడి విజయ్‌పై దాడిచేయగా, దాడిలో భాగంగా వారు దగ్గరున్న కత్తిని తీసి పొడిచే ప్రయత్నం చేస్తుండగా పక్కనే ఉన్న బండరాయితో విజయ్ ప్రశాంత్‌ను గట్టిగా కొట్టాడ. కుప్పకూలిన ప్రశాంత్‌పై లకిడి విజయభాస్కర్, కుమారులు దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడిలో ప్రశాంత్ అక్కడికక్కడే కుప్పకూలిపోగా సాయికుమార్ రక్తగాయాల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు.ఈ విషయాన్ని గొడవ జరుగుతున్న సమయంలోనే పోలీసులకు సమాచారం అందడంతో సంఘటనా స్థలానికి అర్బన్ సీఐ యుగంధర్ చేరుకున్నారు. తక్షణమే రక్తగాయాల మధ్య ఉన్న సాయి కుమార్‌ను అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. కాగా ప్రశాంత్ మాత్రం అప్పటికే మృతి చెందినట్లు సమాచారం. అప్పటికే మృతిచెందిన ప్రశాంత్, సాయికుమార్‌ను పరిశీలించి చికిత్స పొందుతున్న లకిడి విజయ్‌ను వారి కుమారులు ప్రమోద్, తనుష్‌ను చికిత్స అనంతరం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరు కున్న సీఐ సంఘటన గురించి ఆరా తీశారు. విషయం తెలిసిన వెంటనే డిఎస్పీ వంశీ ధర్ గౌడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి అక్కడి నుంచి ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మృతి చెందిన ప్రశాంత్, సాయకుమార్‌ల మృత్తదేహాలను పర్య వేక్షించారు. అనంతరం డిఎస్పీ, సీఐలు సంఘటన తీరుపై ఆరాతీసి చికిత్స పొందుతున్న లకిడి విజయ్ కుమార్, అతని కుమారులును అదుపులోకి తీసుకున్నారు. సంఘటన గురించి పట్టణమంతా దావానంలా వ్యాప్తి చెందడంతో ప్రజలు అధిక సంఖ్యలో ఆసుపత్రికి చేరుకోగా పోలీసులు వారిని చెదరగొట్టారు.

### పట్టపగలు కత్తితో దాడి

### పోలీసుల అదుపులో నిందితులు

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

### రూ. 21,87,500 విలువ చేసే బంగారు స్వాధీనం





రాయచోటి,జనవరి04,ప్రభాత వార్త :

పట్టపగలు దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఏడుగురిని అరెస్టు చేసినట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఎస్పీ కృష్ణారావు నిందితులను అరెస్టు చసిన సందర్భంగా విలేఖర్లతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో 9చోట్ల చోరీ కేసుల్లో 7 మంది ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు రూ,2187500 విలువ చేసే 437.76 గ్రాముల బంగారు, 417 గ్రాముల వెండి, ఒక కారు స్వాధీనం చేసు కున్నట్లు ఆయన తెలిపారు. గుర్రంకొండ పెద్దమండెం, తంబళ్లపల్లె, లక్కిరెడ్డి పల్లెల పోలీసు స్టేషన్‌ల పరిధిలో పలు దొంగతనాలు జరిగినట్లు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. దొంగతనాలకు పాల్పడే వారిని పట్టుకునేం దుకు రాయచోటి డివిజన్ డీఎస్పీ మహబుబ్ బాషా పర్యవేక్షణలో వాయిల్పాడు సిఐ సురేష్ కుమార్ గుర్రం కొండ ఎస్ ఐ దిలీప్‌కుమార్ రెండు టీంలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానంతో చోరీలు జరిగిన ప్రదేశాలలో సిసి కెమరా పుటేజిలు ద్వారా పోటోలు సేకరించి ఇదే తరహాలో గతంలో రాయచోటిలో కూడా దొంగతనాలు జరిగిన విధానాన్ని కూడా వారు సిసి కెమరాలలో పుటేజీని సేకరించి వాటి పోటోల ఆధారంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాలలో ఇటువంటి దొంగతనాలకు పాల్పడిన వారిని గుర్తించి విచారించామన్నారు. ఆ విచారణలో అన్నమయ్య జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్‌లలో కేసు నమోదైన తమిళనాడు రాష్ట్రానికి చెందిన కార్తికేయన్ మురుగేంద్రన్, మోహన్ రాజ్, శక్తివేల్, మురళి, దినగరన్, పితిరుపతి, వెంకటేశ్‌లను అరెస్టు చేశామన్నారు. వారు దొంగతనాలకు చేసేందుకు వాడిన పనిముట్లు రెండు పల్సర్ బైక్‌లు, ఆరు సెల్ పోనులను సీజ్ చేయడం జరిగిందన్నారు. దొంగతనాలకు పాల్పడిన వారిని అరెస్టు చేయడమే కాకుండా వారు కొల్లగొట్టిన బంగారు వెండి నగలను రీకవరీ చేయడంలో విధి నిర్వహణలో ఉత్తమమైన విధులను నిర్వర్తించి పోలీసులు పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని పెంపొందించేలా చేసిన పోలీసు సిబ్బందిని ప్రసింసించి రివార్డులు అందజేశారు.

### పకడ్బందీగా 2వ విడత

# జగనన్న ఆరోగ్య సురక్షా క్యాంపులు

### కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయండి : జిల్లా కలెక్టర్ గిరీష పీయస్

రాయచోటి,జనవరి04,ప్రభాత వార్త :



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గిరీష పియస్ అధికా రులకు సూచించారు. గురువారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష ఐసిడి యస్, రీసర్వే మూడవ దశ, తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యద ర్శి డాక్టర్ కెయస్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమమంలో జిల్లా కలెక్టర్ గిరీష పియస్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ లు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పియస్ మాట్లాడుతూ జనవరి 2నుండి జరుగుతున్న రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా రోగులకు మెరుగైన చికిత్సలు చేయాలన్నారు. వాలింటీ ర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించి ఆ వివరాలు స్థానిక వైద్య సిబ్బందికి అందజేయాలన్నారు.ప్రజలు వైద్య శిభిరాలకు హాజరయ్యేందుకు వీలుగా ఏఎన్‌యం లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పేషంట్లకు సహకరించాలన్నా రు. ఈ కార్యక్రమంలో వైద్యాదికారి మల కొండయ్య పాల్గొన్నారు.

### మహిళలను

# లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### – డీఆర్డీఏ పీడీ సత్యనారాయణ

రామాపురం, జనవరి 4, ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు స్వయం సహాయక సం ఘం సభ్యుల మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నమ య్య జిల్లా డీఆర్డీఏ పీడీ సత్యనారాయణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం లో గురువారం లక్‌పతి దీది అనే కార్యక్రమంపై వీవోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ సంఘం నుంచి నెలకు రూ.10వేల కన్నా ఎక్కువ ఆదాయం సంపాదించి 70 మంది సంఘ సభ్యులు గుర్తించాలన్నారు. ఎన్ఆర్ఎంఎల్ ప్రాజెక్టులో భాగంగా జనవరి 20వ తేదీ నుంచి రామాపురం మండలంలో ప్రతి వీఓఏలో 18 సంవత్సరాల నుంచి భూమి ఉన్న చిన్న, సన్నకారు కవులు రైతులను గుర్తించి కనీసం 5నుంచి10 మంది మహిళలు రైతు ఉత్పత్తిదారులుగా సంఘాలు చేయాలని ప్రతి సంఘానికి 12 మంది నుంచి 19 మంది సభ్యులు ఉండాలన్నారు. ఏ విధంగా సంఘం ఉత్పత్తి చేసుకోవడం వల్ల వ్యవసాయంలో అధిక రాబడి పెంచుకోవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో మెళకువలు మార్కెటింగ్ రుణ సదుపాయాలు మౌలిక సదుపాయాలు రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా కల్పించడం జరుగుతుందన్నారు. సెల్ఫ్ కార్యక్రమాలపైన వైఎస్ఆర్ ఆసరా చేయూత లబ్ధిదారుల జీవనోపాధులపైన రివ్యూ చేయడం జరిగింది. పొదుపు సంఘాలలో ఉండే మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆయన తెలిపారు. మహిళలు తమకు వచ్చే రాబడితో జీవనోపాదులను పెంచుకోవాల్సి ఉంటుందని ఒక్కొక్క మహిళా ప్రతి నెలకు రూ.10వేలు సంపాదించుకోవాలన్నారు. వెలుగు సిబ్బంది డ్వాక్రా సంఘాల సభ్యులకు జీవనోపాధి మెరుగునకు మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు అధికారులు గంగార్జున దర్మరాజు, ఖాదర్‌వల్లీ, దేవసేన, ఎల్‌సీఎస్‌లు శ్రీనివాసులు, సీసీలు ప్రసాద్, నరసింహులు, నాగభూషణ్‌రెడ్డి, ఆదినారాయణ, నాగరాజా, వెలుగు సిబ్బంది, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డికి బ్రహ్మరథం

బి.కొత్తకోట, జనవరి 4, ప్రభాతవార్త



బి.కొత్తకోట మండలం గోళ్లపల్లి పంచాయతీలో గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డికి స్థానిక ప్రజలు పూలమాలలు, దుశ్శాలువాలతో సన్మానం తో పాటు కర్పూర హారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ప్రతి గడపలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదే విధం గా ఎమ్మెల్యే గా తాను చేసిన అభివృద్ధి సంక్షేమంతో పాటు సౌకర్యా ల ఏర్పాటుపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి కోసం సీఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిల సహకారంతో నిరంతరం కృషి చేశానని చెప్పు కొచ్చారు. ఏ నియో జకవర్గానికి కేటాయించని ఎక్కువ మోతాదులో పక్కా గృహాలు, ఆసరా, పెన్షన్లతో పాటు సంక్షేమ పథకాల మంజూరుకు సహకరించినట్లు చెప్పారు. గత పాలకులు చేయలేని గ్రామ గ్రామానికి రోడ్లు, సిమెంట్ రోడ్లు, తాగునీటి సౌకర్యం, సచివాలయాల నిర్మాణం ఆర్‌బీకే మినీ హెల్త్ సెంటర్ డిజిటల్ లైబ్రరీలు నాడు నేడులో పాఠశాలల ఆధునీకరణ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేశానని రాబోయే ఎన్నికల్లో మరో మారు వైకాపాకు పట్టం కట్టి సీఎంగా జగన్, ఎమ్మెల్యేగా తనకు మరో అవకాశం ఇస్తే తంబళ్లపల్లె నియోజకవర్గం రాష్ట్ర చిత్రపటంలో మొదటి స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. అనంతరం గడప గడపలో వచ్చిన సమస్యలను అప్పటికప్పుడే పరిష్కా రానికి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ఆయన వెంట మండలంలోని అధికా రులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, గృహ సారథులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### నేడు బి.కొత్తకోటలో ఎమ్మెల్యేచే ఆసరా పెన్షన్ల పంపిణీ

బి.కొత్తకోట, జనవరి 4, ప్రభాతవార్త: బి.కొత్తకోట నగర పంచాయతీలో సీఎం జగన్ పెంచిన రూ.3వేలు పెన్షన్లు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో శంకరయ్య విలేకరులకు తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వాటర్‌షెడ్ ఛైర్మన్లు, వాలంటీర్లు, గృహ సారథులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు హాజరుకావాలని తెలిపారు.

# వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు ఇన్సాఫ్ డిమాండ్

...2లో

## క్రిస్టియన్ మైనార్టి చైర్మన్ జాయింట్ సెక్రటరీలకు సన్మానం

రాజంపేట జనవరి 4,ప్రభాతవార్త



ఇటీవల వైఎస్ఆర్సీపీ తరపున క్రిస్టియన్ మైనార్టీ సంఘానికి ఏకగ్రీవ ఎన్నికైన చైర్మన్ జాయింట్ సెక్రటరీలకు గురువారం రాజంపేట బెతెల్ చర్చిలో యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ తరపున అన్న మయ్య జిల్లాకు చెందిన బోనస్ జాన్ బాబుని పల్లపు వెంకటేశును సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జిల్లాలోని వైసీపీ పార్టీ మమ్ములను ఏకగ్రీవంగా క్రిస్టియన్ మైనార్టీ సంఘాలకు ఎన్నుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు.అదేవిధంగా మాపై ఉంచిన పార్టీ అధిష్టానం మాపై ఉంచిన బరువు బాధ్యతలను విస్మరించకుండా తమ వంతు కృషి చేసి జిల్లాలోని వైసీపీ పార్టీ అధినాయకులకు మంచి పేరు తెచ్చి పెడతామని వారు తెలిపారు. బెతెల్ చర్చిలో ఉన్న సమస్యలను కూడా పాస్టర్ల అసోసియేషన్ తమ దృష్టికి తెచ్చారన్నారు. ఈ చర్చికి ప్రహరీ ఇతర సమస్మలను కూడా స్థానిక ఎమ్మెల్యే దృష్టికి ఎంపి మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు.క్రిస్టియన్ మైనార్టీలకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాము ముందుండి పరిష్కరిస్తామని వారు తెలిపారు.ఈ కార్చక్రమానికి క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పాస్టర్లు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు ఇన్సాఫ్ డిమాండ్



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 4, ప్రభాతవార్త

వక్ఫ్ బోర్డు ఆస్థులను కాపా డాలని ఇన్సాఫ్ ఆధ్వర్యంలో గురు వారం శివాలయం సర్కిల్లో నిర సన చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ మాట్లా డుతూ జిల్లాలో వక్ఫ్ బోర్డు ఆస్థులను పరిరక్షించడంలో అధికా రులు పూర్తిగా విఫలం అయ్యారని, అక్రమణదారుల నుండి వక్ఫ్ భూములను కాపా డాలని ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేద న్నారు. ఇలా అయితే అధికారులు ఎవరికోసం పనిచేస్తున్నట్లు, వక్ఫ్ భూమిని కొంతమంది ఆక్రమించుకొని తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి పంచాయతీ కార్యాలయాల నుండి ఇంటి నిర్మాణాలకు అనుమతులు తీసుకొని కోట్లాది రూపా యలు విలువైన భూములు అక్రమణలు జరుగుతూ ఉన్నాయ న్నారు. ఈ వక్ఫ్ భూములను పరి రక్షించాలని 2019-2020లో రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్థులను పరిరక్షణ కోసం 20కోట్ల రూపాయలు నిధులు కేటాయింపు, ప్రహరి గోడల నిర్మాణం చేసి హోం గార్డులను ఏర్పాటుచేస్తామని నిధులు కేటాయింపు చేసింది ప్రభుత్వం కాలం పూర్తి అవుతున్న ప్రహరీ గోడలను ఏర్పాటుచేయకుండా నిధు లను స్వాహా చేశారన్నారు. రాష్ట్రంలో వక్ఫ్ భూములు వేల ఎకరాలు అక్రమణ దారుల ఆధీనంలో ఉన్నాయని, ఉప ముఖ్యమంత్రి సొంత జిల్లాలో వక్ఫ్ భూము లను పరిరక్షణ చేయలేని ఉప ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వక్ఫ్ బోర్డు ఆస్థులను అక్రమణ దారులు అక్రమించి కోట్ల రూపా యలు భూమి క్రయవిక్రయాలు చేసు కుం టే సంబంధిత అధికారులు స్పందించ కుండా కార్యాలయాలకే అంకిత మయ్యా రన్నారు. కార్యక్రమంలో ఇన్సాఫ్ సమితి సభ్యులు బాబ, మాలిక్, జబీవుల్లా, కరీముల్లా, షేక్షా, షబ్బీర్, రాజ్కుమార్, మునయ్య, కమాల్ బాష, రవి, బాష, నరసింహులు, సాంబ, మహమ్మద్ పాల్గొన్నారు.

## 13వ వార్డులో అయోధ్య అక్షింతలు పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 4, ప్రభాతవార్త



జనవరి 22వ తేదిన అయో ధ్య నందు జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సంధర్భంగా ఆయోధ్యలో పూజింప బడిన అక్షింతలను గురువారం 13వ వార్డులో ఇంటింటికి అందజేశారు. ఈ సంధ ర్భంగా నరేష్కుమార్ మాట్లా డు తూ ఈనెల 22వ తేదిన జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లైవ్ ప్రోగ్రాం నందు చూస్తూ ఈ అక్షింతలను కుటుంబ సభ్యులంతా తలపై చల్లుకోవాలని ఇంటింటికి తెలియజేశారు. కార్యక్రమంలో సివి జయలక్ష్మి, ఆంజ నేయులు, భాస్కర్రెడ్డి, నరేంద్ర, సుధాకర్, రామకృష్ణ, ప్రకాష్ పాల్గొన్నారు.

## 6న వెల్లాల దేవాలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

రాజుపాళెం, జనవరి 4, ప్రభాతవార్త



పురాతన వెల్లాల శ్రీ సంజీవ రాయస్వామి ఆలయ పున: నిర్మాణానికి ఈనెల 6వ తేదిన శనివారం ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచ మల్లు శివప్రసాద్రెడ్డి భూమిపూజ చేస్తారని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు, ప్రజలు తరలి రావాలని వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వెల్లాల పుణ్య క్షేత్రంలో భూమిపూజ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను వైసిపి మండల నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఆలయ పరిస రాలు, స్టేజి నిర్మాణం ఇక్కడికి వచ్చిన ప్రజలకు భోజన ఏర్పాట్లలో భాగంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మండపాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఈ భూమిపూజ కార్యక్రమం జరుగుతుందన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి మహిళలు, ప్రజలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు వివిధ ప్రాం తాల నుంచి వచ్చే భక్తులకు ఈ భూమిపూజ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలి వస్తారని అందుకు అనుగుణంగా ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్రెడ్డి అకుంఠిత పట్టుదలతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ ఆలయ పున: నిర్మాణానికి మొదటి విడతగా 3.55కోట్లు మంజూరు చేశా రన్నారు. ఇంచార్జ్ ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆలయ పున: నిర్మా ణం ఎమ్మెల్యే సారథ్యంలో అత్యంత అధ్భుతంగా నిర్మాణం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గుద్దేటి రాజారాంరెడ్డి, పోలీస్ కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగేశారెడ్డి, మాజీ కౌన్సిలర్ పెద్దిరెడ్డి శౌరి సుభాష్ రెడ్డి, సచివాలయం కన్వీనర్ వెలవలి శేఖర్రెడ్డి, మండల వైసిపి నాయకులు కానాల బలరామిరెడ్డి, గోపల్లె సర్పంచ్ గోవర్ధన్రెడ్డి, మండల వైసిపి యువ నాయకుడు గౌతమ్రెడ్డి పాల్గొన్నారు.

## ఖాజీపేటలో ఆశవర్కర్ల ధర్నా...

ఖాజీపేట జనవరి 4, ప్రభాతవార్త



మొన్న అంగన్వాడీలు నిన్న మున్సిపల్ కార్మికులు ప్రభుత్వం పై తిరుగు బావుటా ఎగురవేస్తూ సమ్మె బాట చేపట్టగా నేడు ఆశా వర్కర్ల సైతం తమ డిమాండ్లు నెరవేర్చాలని ఖాజీపేట ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. ఖాజీపేట ఆశవర్కర్ల లీడర్లు ఆంజనేయకొట్టాలు ఆశవర్కర్ దేవిల సారధ్యంలో ఆశ కార్యకర్తలు గురువారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మిడుతూరు ఆశ కార్యకర్త ఆధ్వర్యంలో మిడుతూరు ఆసుపత్రిలో ఆశ వర్కర్లు దొరతి,లక్ష్మీ దేవి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని 20డిమాండ్లతో ధర్నా నిర్వహించారు. కార్యక్రమం లో ఖాజీపేట ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## ఆటోను లాగుతూ నిరసన తెలిపిన అంగన్వాడీలు

పోరుమామిళ్ల , జనవరి4 (ప్రభాతవార్త )



స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టన నిరసన గురు వారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. అనంతరం అంగన్వాడీలు అంబే ద్కర్ విగ్రహం ఎదురుగా ఆటో లాగుతూ జీతాలు పెంచాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్ మాట్లాడుతూ జీతం కోసం అంగన్వాడీలు 24 రోజులుగా సమ్మె చేస్తూ ఉన్నా పట్టించుకోని ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీలు రోడ్డెక్కి 24 రోజులుగా జీతాలు పెంచాలని విన్నవించుకుంటున్నా పట్టించుకోకుండా మిమ్మల్ని ఉద్యోగం నుంచి తొలగిస్తామని భయపెట్టడం సరైనది కాదన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి అంగన్వా డీల సమస్యలు పరిష్కరించి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేకపోతే సమ్మె ఉధృతం చేస్తామన్నారు. క్యాక్రమంలో పోరుమామిళ్ల ప్రాజెక్ట అధ్యక్ష, కార్యదర్శులు మేరి వినోదా, దస్తగిరమ్మ, జ్యోతిమ్మ, అంజనమ్మ, లీలావతి, రమాదేవి, శ్రీదేవి పాల్గొన్నారు.

## ఆటల పోటీలలో నైపుణ్యతను పెంచుకోవాలి

### ఎంపిడిఓ సాయినాయక్

గోపవరం,జనవరి 4 ప్రభాతవార్త;



ఆటల పోటీలలో ప్రతి విద్యార్థి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఎంపిడిఓ సాయినాయక్ అన్నారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సచివాలయాలకు సంబందించిన పిడి మాస్టర్స్ తో గురు వారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ఈ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్యదరు ్శలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి సచివాలయానికి 5 టీములు ఉన్నాయన్నారు. ఇందులో ఒక మంచి టీమ్ను ఈ నెల 24న జిల్లాకు ఎంపిక చేయాలన్నారు. మండలంలో గెలుపొందిన టీమ్కు రూ,12000 పైన బహుమతి ఉంటుందన్నారు.క్రికెట్,వాలీబాల్,బ్యాట్మెంటిన్,కబడ్డీ,కోకో,ఆటలలో ప్రతిభను సాటాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ప్రధానంగా బాలికలలో క్రీడా నైపుణ్యాన్ని పెంపోందించేందుకు ఇటు కార్యదర్శులు,ఆటు పిడి మాస్టర్స్ కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలి ్సన అవసరం ఉందన్నారు. అనంతరం ఆటల పోటీల విషయం పై పలు అంశాలను చర్చించారు. కార్యక్రమంలో పిడి మాస్టర్స్ సుబ్బారావు, గీతా, ప్రభాకర్, జిలాన్బాషా, జయరామ్, మల్లికార్జున, షేక్పీరాన్ పాల్గొన్నారు.

## ఆశా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మైదుకూరు జనవరి 4,ప్రభాత వార్త



ఆశావర్కర్ల సమస్యలను పరిష్క రించాలని కోరుతూ పిహెచ్ సి సెంటర్ దగ్గర కార్మికులు నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పి.శ్రీ రాములు మాట్లాడుతూ ఎన్నో ఎండ్లుగా ఆశాకార్మికులతో వెట్టి చాకిరి చెయించుకుంటు ఆశాకార్మికుల వేతనాలు పెంచక పోవడం భాధాకరమని ఇప్పటికైన ఆశాకార్మికుల వేతనాలు పెంచాలని, ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంటు బెనిఫిట్ క్రింద 5లక్షల రూపాయలు ఇవ్వాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కారున్య నియమకాలను జరపాలని,నాణ్యమైన బట్టలు ఇవ్వాలని, 5జీ సెల్ఫోన్లు ఇవ్వాలని,ఆశాఖాళీలను భర్తీ చేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్మికులు పాల్గోన్నారు.

## మహిళకు రక్తదానం

ప్రొద్దుటూరు, జనవరి 4, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మైదుకూరు మండలం ఉత్సవరం గ్రామానికి చెందిన నాగమ్మ 40 సంవత్సరాల మహిళ రక్తహీనతతో బాధపడుతున్నట్లు వైద్యులు సూచన మేరకు ఆదరణ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు సత్యనారాయణ ఒక పత్రిక విలేకరి ఉదయ్ కుమార్ చేత రక్తదానం చేయించారు. అడిగిన తక్షణమే రక్తదానం చేసిన ఉదయ్కుమార్కు సంస్థ అధ్యక్షులు బైసాని సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, జనవరి 4, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజికవర్గం లోని అనారోగ్యంతో చికిత్స పొందిన పేద ప్రజలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్రెడ్డి పంపిణి చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నలుగురు లబ్దిదారు లకు 5లక్షల 84వేల రూపాయలు చెక్కులను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి ఎమ్మెల్యే ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం సహాయనిధి పథకం పేదలకు ఒక వరంలా పనిచేస్తుందని ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్రెడ్డి, నూక నాగేంద్రారెడ్డి, కమాల్బాష, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, 22వ వార్డు వైసిపి ఇంచార్జ్ హిదాయత్ పాల్గొన్నారు.

## ఎస్సిఆర్ఎంయుకు పెరుగుతున్న ఆదరణ

నందలూరు, జనవరి 4 ప్రభాతవార్త

సౌత్సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్ డివిజనల్ సెక్రటరి సిఎస్ విజయ్కుమార్ ఆధ్వర్యంలో సౌత్సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘం నుండి యూనియన్లో జాయిన్ అయిన నందలూరు బ్రాంచ్లో సిగ్నల్ డిపార్టుమెంటలో పనిచేస్తున్న పి.పీరయ్య. ఆయన నందలూరులో సిగ్నల్ మెయింటైనర్గా గత 13 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. పీరయ్య మాట్లా డుతూ గుంతకల్ డివిజనల్ యూనియన్ కార్మికులకు చేస్తున్న పనులకు ఆకర్షి తులై నేను యూనియన్లో జాయిన్ అయ్యాను ప్రస్తుతం గుంతకల్ డివిజన్లో మే ఎలక్షన్ జరిగిన యూనియన్ ఏకపక్షంగా గెలుస్తున్నదని దీనికి కారణం యూనియన్ నాయకులు కార్మికులు చేస్తున్న నిస్వార్థసేవే కారణమని చెప్పడం జరి గింది. కార్యక్రమంలో నందలూరు బ్రాంచ్ ఛైర్మన్ పి.గోపినాధ్, సెక్రటరి కె.విశ్వనాధ్, జనరల్ వర్కింగ్ కమిటి మెంబరు మధు, కార్మికులు బి.సిద్దయ్య, బివి శివకుమార్రాజు, సి.వినోద్ కుమార్, ఐ.నరసింహులు, ఎస్.నరసింహులు, బి.సుధీర్ కుమార్, అబ్దుల్రజాక్, పి.రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

కడప వైద్యవిభాగం, జనవరి 4, ప్రభాతవార్త:

సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి ఆధ్వర్యంలో గురువారం పలువురు పార్టీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని హితవు పలికారు. పార్టీలో చేరిన సులోచన, నగర మహిళా ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ, నగర మహిళా ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ, నగర ఆర్గనైజేషన్ సెక్రటరీ, వెంకట సుబ్బమ్మ నగర మహిళా కార్యదర్శిలకు పార్టీ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్, సిటీ మహిళా అధ్యక్షురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, జనవరి 4, ప్రభాతవార్త



రాష్ట్రంలో పేద ప్రజల ఆకలి తీర్చడమే జగన్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. గురు వారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయం, సాయంత్రం అని బిసెంట్ మున్సిపల్ పాఠశాల మైదా నంలో ఏర్పాటుచేసిన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృధ్ధులకు, వితంతువులకు, దివ్యాంగులను సంరక్షించు కోవడమే వైకాపా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అందులో భాగంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వృధ్ధాప్య పింఛన్ కానుకను 3 వేలకు పెంచినట్లు తెలిపారు. చంద్ర బాబు ప్రభుత్వంలో ప్రతి నెలకు వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్ అందించే వారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీముని పల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగేశారెడ్డి, కౌన్సిలర్లు నాగేంద్రారెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మల్లి కార్జున యాదవ్, వరికూటి ఓబుల్రెడ్డి, గరిశపాటి లక్ష్మిదేవి, కమాల్బాష, పాతకోట వంశీధర్రెడ్డి, భూమిరెడ్డి వంశీధర్రెడ్డి, మున్సిపల్ కమీషనర్ పివి రమణయ్య, వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు, వృధ్ధులు, వితంతువులు పెత్తఎత్తున పాల్గొన్నారు.

## ఏపీకి రాజధాని లేకుండా చేసిన సీఎం జగన్

### మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 4, ప్రభాతవార్త



ఏపీకి రాజధాని లేకుండా చేసిన మూర్ఖపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరా జుల రెడ్డి గురువారం ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 32వ వార్డులో నిర్వహించిన బాబు ష్యూరిటి భవి ష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసతం పేట ఊటుకూరు వీరయ్య, మిట్టమడి వీధులలో ప్రతి ఇంటికి వెల్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో టిడిపి యువనాయకులు నంద్యాల కొండా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, తేదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు బద్వేలి రవీంద్రారెడ్డి, రవి శంకర్ రెడ్డి, రాజేంద్రనాథ్రెడ్డి, శ్రీధర్రెడ్డి, శంకర్రెడ్డి, ప్రభాకర్రెడ్డి, ప్రతాప్రెడ్డి, రఘునాథరెడ్డి, చిన్నారెడ్డి, నందం రామయ్య, మార్తల శ్రీనివా సుల రెడ్డి, రాజారాం, ఆర్య భట్ట మధు,తల్లం బాలాజి, వీరారెడ్డి, మహేశ్వర్రెడ్డి, సుబ్బారావు, విశ్వనాథ్, మాజీ కౌన్సిలర్లు వద్దిబాలుడు, నరసింహులు, యర్రన్న, సోమా బాలయ్య, తలారి పుల్లయ్య, టప్పా మహబుబ్బాష పాల్గొన్నారు.

## నిరాధార ఆరోపణలు సరికాదు

### మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 4, ప్రభాతవార్త తన సోదరుడు, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డిపై నిరాధర ఆరోపణలు చేయడం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి సరికాదని మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మండి పడ్డారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డులోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్రెడ్డి గతంలో కామనూరు గ్రామంలో అక్రమంగా ఇసుక అమ్ముతున్నా రని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తమ్ముడు రాఘవరెడ్డిపై ఆరో పణలు చేసిన ఎమ్మెల్యే రాచమల్లు నిరూపించగలరా అని ప్రశ్నించారు. గ్రామ అభివృద్ధి కమిటి ద్వారా పలు దేవాలయాలకు, ఆసుపత్రి, పాఠశాల అభివృద్ధికి నిధులు ఉపయోగించి ప్రజలకు సేవ చేశారని ఆయన తెలిపారు. గ్రామ కమిటీ అభివృద్ధిలో తన తమ్ముడు రాఘవరెడ్డి ఒక పైసా నిధులు కూడ దుర్వినియోగం చేయలేదని అలాంటి వ్యక్తిని చులకనగా మాట్లాడటం తగదని వరద హెచ్చ రించారు. గ్రామాభివృద్ధి కమిటీలో ఇసుక ద్వారా వచ్చిన నిధులు గ్రామాభివృద్ధికి వినియోగించామని ఆయన తేటతెల్లం చేశారు. ఇకపై తనపై గాని, తమ కుటుంబంపై గాని తన నాయకులపై, కార్యకర్తలను గాని దుర్భాషలు అడిగితే సహించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు.

## అంధులకు ఆదర్శం లూయిస్ బ్రెయిల్

కడప వైద్యవిభాగం, జనవరి 4, ప్రభాతవార్త



లూయిస్ బ్రెయిల్ 215వ జయంతి సందర్భంగా కడప జిల్లాలోని కడప నగరంలో అంధుల పాఠశాలలో ఆయన జయంతి ఉతనసవాలు జరుగుతున్న సందర్భంగా ఉమ్మడి ఏపీలోని అంధులు పాల్గొని ఉత్సవాలలో కొండ పాల కొండయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండా సుబ్బయ్య అంధుల పాఠశాల ప్రిన్సిపల్ ఎం.శంకరయ్య పాల్గొని లూయిస్ బ్రెయిల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రెయిలీ పుట్టిన రోజు అంధులకు ఓ పండగ అని ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అంధులు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమంలో పాటలు పోటీలు, క్యారమ్స్ పోటీలు నిర్వహించడం ఎంతో హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సేవా సంస్థ అధినేత షేక్ రాయల్ కరీముల్లా, కడప ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ సూర్యరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్లో షర్మిల చేరడాన్ని స్వాగతిస్తున్నాం

కడప వైద్యవిభాగం, జనవరి 4, ప్రభాతవార్త

వైఎస్ఆర్సీపీ అధ్యక్షురాలు రాజశేఖర్రెడ్డి కుమార్తె షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య ఓ ప్రకటనలో తెలిపారు. షర్మిల రాకతో రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. షర్మిల కాంగ్రెస్లో చేరడం వల్ల ఏపీలో పూర్వ వైభవం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ రాష్ట్ర ప్రజలు ప్రాంతీయ పార్టీల పరిపాలన చూసిన తరు వాత కాంగ్రెస్ పార్టీ కావాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రత్యేక హోదా, రాయలసీమ, స్పెషల్ ప్యాకేజీ ఒక కాంగ్రెస్తోనే సాధ్యమని ఆయన తెలిపారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం

కడప ఎడ్యుకేషన్, జనవరి 4, ప్రభాతవార్త



సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారని అనేక సార్లు స్వయంగా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ దృష్టికి విద్యార్థులు, విద్యార్థి సంఘాలు తీసుకెళ్లినా పరిష్కరించలేదని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ యాదవ్ ఆరోపించారు. ప్రధానంగా కడప నగరంలోని డిసెంబరు 29వ తేదీ ప్రకాష్ నగర్లో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర కళాశాల వసతి గృహంలో విద్యార్థుల సమస్యలు ఎదుర్కొంటు న్నారని మెనూ ప్రకారం పెట్టడం లేదని వర్కర్లు అదనంగా ఏర్పాటు చేయాలని వసతి గృహ అధికారిని కూడా మార్చాలని విద్యార్థులతో కలిసి ఆందోళన చేసిన సమస్యలను పరిష్కరించడంలో డీడీ పూర్తిగా విఫలం చెందారని స్వయానా ఇన్ఛార్జి వస్తే గృహ అధికారిగా కొనసాగుతున్న బీసీ వసతి గృహ అధికారి జయ ప్రసాద్ రాజు, తనకు ఇన్ఛార్జి వసతి అధికారిగా వద్దని పలుమార్లు రాతపూర్వకంగా ఎస్డబ్ల్యూఓ డీడీకి ఇచ్చిన ప్పటికీ నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో పీడీఎస్యూ నగర అధ్యక్షుడు గణేష్, పీడీఎస్యూ నగర నాయకులు బాబు, సింహాద్రి, శ్రీని వాసులు రెడ్డి, హేమసుందర్రెడ్డి పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలి

కడప ఎడ్యుకేషన్, జనవరి 4, ప్రభాతవార్త



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానంను రద్దు చేయాలని పీఎస్యూ తో పాటు మరో 15 విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యునైటెడ్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా పేరుతో జనవరి 12వ తేదీ దేశరాజధాని ఢిల్లీలో జరుగు పార్లమెంటు మార్చ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందామనే డిమాండ్లతో పార్లమెంటు మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 50వేల మంది విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. గత 9 సంవత్సరాల కాలంలో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను అమ్మేస్తూ ఉద్యోగ అవకాశం లేకుండా చేయడం జరుగుతోంది. విద్యార్థి నిరుద్యోగ యువత దేశంలో బీజేపీని వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో పీఎస్యూ నాయకులు భాస్కర్, సతీష్, అల్లాబకాష్, ఐటీఐ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగులకు దుస్తులు వితరణ

పులివెందుల, జనవరి 4, ప్రభాతవార్త



అంధులలిపి ప్రదాత లూయీ బ్రెయిల్ 215వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పులివెందుల పట్టణంలోని పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలో ఉన్న వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏపీ దివ్యాంగుల నెట్వర్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి 26వ వార్డు కౌన్సిలరు లక్ష్మిప్రసన్న ముఖ్య అతిథిగా హాజరై లూయీబ్రెయిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నగరిగుట్టలో పేపర్ ప్లేట్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేసిన విభిన్న ప్రతిభావంతురాలు వెంకటలక్ష్మి ఆర్థికసాయంతో 20మంది దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. అవయవలోపంతో బాధపడుతున్నప్పటికీ తనతోటి వికలాంగులకు చేయూతనందించిన వెంకటలక్ష్మిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇ.రఘునాథరెడ్డి, కౌన్సిలరు లక్ష్మిప్రసన్న, పరిశ్రమ యజమాని వెంకటలక్ష్మి, రెడ్డి కమ్యూనిటీ డెవలప్ మెంట్ సొసైటి కన్వీనరు క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటి అభివృద్ధికి చర్యలు

పులివెందుల, జనవరి 4, ప్రభాతవార్త



పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు మార్కెట్ కమిటి ఛైర్మన్ గోటూరు చిన్నప్ప అన్నారు. పులివెందుల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి సమావేశ భవనంలో గురువారం పాలక మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటి అభివృద్ధికి అన్నివిధాలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ఛైర్మన్ సర్వోత్తమ్రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం

గాలివీడు, జనవరి 4(ప్రభాతవార్త):



ఓటుహక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని ఆర్ఐ బాలాజీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండు వరకు విద్యార్థులు స్థానిక ప్రజలతో కలిసి ప్లకార్డులు చేతపట్టి ఓటు ప్రాధాన్యతపై ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీప్ ఆద్వర్యంలో ఈఆర్ఓ రంగస్వామి ఆదేశానుసారం ఓటుహక్కు వినియోగంపై అవగాహనా సదస్సును నిర్వహించామన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కును కలిగి ఉండాలన్నారు. ఓటును నోటుకు, మద్యానికి అమ్ముకోకుండా సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు. ఓటరు చేతిలో ఓటు వజ్రాయుధంతో సమానమన్నారు. కార్యక్రమలో వీఆర్ఓ అల్లాబకష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముగిసిన విజయ్ ప్రీమియర్ లీగ్




కడప వైద్యవిభాగం, జనవరి 4, ప్రభాతవార్త

నగరంలోని కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో ఆంధ్ర మాజీ రంజీ క్రీడాకారుడు విజయ్ పేరున విజయ్ ప్రీమియర్ లీగ్ 10 రోజులుగా జరుగు తోంది. గురువారం ఫైనల్ మ్యాచ్కు ముఖ్య అతిథులుగా కడప ప్రముఖ నాయకులు సంఘ సేవ కులు సయ్యద్ సలావుద్దీన్, ప్రముఖ నాయకులు గుంటి నాగేంద్ర పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని తెలిపారు. క్రికెట్లో అంచెలంచెలుగా ఎదిగిన విజయ్ తన సొంత కష్టం, కృషితో క్రికెట్లో ఎదిగారని విజయ్ని కొనియాడారు. కేకేఆర్ అధ్యక్షుడు ఎం.తారీఖ్ అలీ మాట్లా డుతూ 14 సంవత్సరాలుగా కేకేఆర్ స్థాపించి ఎంతో మంది యువ క్రీడాకారులకు తమ వంతు ప్రోత్సహించడం జరిగిం దన్నారు. లీగ్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠంగా ముగిసిందని తెలిపారు. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన షైనింగ్ కేకేఆర్ లెవెన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 190 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయింది. అనంతరం బరిలోకి దిగిన లియో కేకేఆర్ జట్టు 16.1 ఓవర్లలో 121 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. ఛాంపియన్గా నిలిచిన షైనింగ్ కేకేఆర్ జట్టుకు, రన్నర్గా నిలిచిన లియో జట్టుకు ట్రోఫీలు అతిథులు అందజేశారు.

## కళ్లు మూసుకుని నిరసన ప్రదర్శన

రాజంపేట అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త



ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేందుకు ఎవరు చేయని పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికుల దీన స్థితి ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి కనిపించదా అని సిఐటియు జిల్లా కార్యదర్శి చిట్వేలి రవి కుమార్ ప్రశ్నించారు. నేను ఉన్నాను... నేను చూస్తున్నాను అని సభల్లో చెప్పే ముఖ్యమంత్రికి కనీస డిమాండ్లు పరిష్క రించాలని ఆందోళన చేస్తుంటే స్పందించకపోవడం దారుణమంటూ మండి పడ్డా రు. గురువారం 9వ రోజున ప్రభుత్వ వైఖరికి నిరసనగా మున్సిపల్ కార్మికులు కళ్లు మూసుకుని తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు ఓబయ్య, రమణ, లక్ష్మీదేవి, బాలాజీ, ప్రమీల పాల్గొన్నారు.

# టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడును కలిసిన బీసీ నాయకులు

కలికిరి, జనవరి 4, ప్రభాతవార్త:



రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడును పీలేరు నియోజకవర్గం తెదేపా నాయకులు మంగళగిరిలో ఉన్న పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడిని కలిశారు. ఈ సందర్భంగా దుశ్శాలువాతో పార్టీ నాయకుడు అచ్చెన్నాయుడును ఘనంగా సన్మానించారు. పీలేరు నియోజకవర్గంలో మండలాల్లో తెదేపా బలోపేతం గురించి అలాగే జరగనున్న ఎన్నికల్లో పీలేరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని వారు పార్టీ అధ్యక్షునికి తెలిపారు. రాజంపేట పార్లమెంటు పరిధిలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ తెదేపా బలోపేతానికి కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు టీడీపీ కురభసంఘం కన్వీనర్ జనార్ధన్ గౌడ్, రాజంపేట పార్లమెంటు టీడీపీ రజక సంఘం కన్వీనర్ జ్ఞానమూర్తి, రాష్ట్ర పంచాయతీ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, కలికిరి మండలం టీడీపీ బీసీ నాయకులు అమర్‌నాథ్, రాజంపేట పార్లమెంటు టీడీపీ ఎస్సీ సెల్ కన్వీనర్ మోహన్‌లు ఉన్నారు.

# మర్రికుంటపల్లెలో గ్రామ సభ

కలికిరి, జనవరి 4, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో గురువారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అధ్యక్షతన హర్‌ఘర్ జల్ ఉత్సవ గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీలోని గ్రామాల్లో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేసినట్లు గ్రామ సభలో సర్పంచ్ తెలపడం జరిగింది అదే విధంగా పంచాయతీలో మంచినీటి సమస్య తలెత్తకుండా ఇప్పటికే అన్ని గ్రామాల్లో రక్షిత మంచినీటి బోర్లు వేసి పైపులైన్లు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ సభలో వివరించారు. ఎక్కడైనా మంచినీటి సమస్యలు వస్తే తక్షణం తమ దృష్టికి తేవాలని సర్పంచ్ రెడ్డిరామ్, కార్యదర్శి గాయత్రిలు తెలిపారు. ఈగ్రామ సభలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ చక్రపాణి, మురంకిందపల్లె పంచాయతీ కార్యదర్శి జనీఫారాణి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీ ఛాంబర్ అధ్యక్షుడిని కలిసిన రాష్ట్ర సర్పంచుల కమిటీ నాయకులు

కలికిరి, జనవరి 4, ప్రభాతవార్త:



విజయవాడలో ఈ నెల 3న జరిగిన పంచాయతీరాజ్ సదస్సులో రాష్ట్ర సర్పంచుల సంఘం సంయుక్త కార్యదర్శి ఎ.రెడ్డిరామ్, పంచాయతీ ఛాంబర్ నాయకులు జనార్ధన్‌గౌడ్, వారి అనుచరులతో జాతీయ పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు వైపీపీ రాజేంద్రప్రసాద్‌ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యక్షుని దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అదే రోజు మంగళగిరిలోని సి.కె.ఫంక్షన్ హాలులో రాష్ట్ర పంచాయతీరాజ్ సదస్సుకు హాజరైన మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు దృష్టికి సర్పంచుల సమస్యలను తెచ్చారు. సదస్సులో రాబోయే తెదేపా ప్రభుత్వంలో సర్పంచులకు అన్ని అధికారాలు, విధులు కల్పించి ఆదుకుంటామని మాజీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు మోహన్, టీడీపీ బీసీ నాయకులు వీరాంజనేయులు, రాజంపేట పార్లమెంటు రజక సంఘం కన్వీనర్ జ్ఞానమూర్తి, అమర్‌నాథ్‌లు పాల్గొన్నారు.

# గిరిజనులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

– ఎంపీడీవో సురేంద్రనాథ్

తంబళ్లపల్లె, జనవరి 4, ప్రభాతవార్త:



మారుమూల ప్రాంతాల్లోని గిరిజన ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ పిలుపునిచ్చారు. గురువారం వికసిత్ భారత్ కార్యక్రమం ఎగువ సుగాలితాండా, కోటకొండ పంచాయతీలో జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీలలోని లబ్ధిదారులకు ఆయుస్మాన్ భవ హెల్త్ కార్డులు, ఉజ్వల పథకం కింద గ్యాస్ ఉచిత కనెక్షన్ల పరికరాలు సర్పంచులు తులసమ్మ, తాళ్ల అరుణ, ఎంపీటీసీ, కవిత పద్మనాభరెడ్డిలు పంపిణీ చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాల క్యాలెండరు ఆవిష్కరించారు. దేశ ప్రధాని మోదీ సందేశం మరియు అభివృద్ధి పథకాల లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోఆర్డినేటర్ మనోహర్‌గౌడ్, మండల బీజేపీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఎంఈవో త్యాగరాజు, ఉపాధి ఏపీవో అంజనప్ప, ఏఈలు అశోక్, హరినాథ్, మాజీ సర్పంచ్ రెడ్డప్ప నాయక్, వాటర్‌షెడ్ ఛైర్మన్ మల్లికార్జున, సచివాలయ అధికార బృందం, ప్రజలు పాల్గొన్నారు.

# నేడు అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇంటర్వ్యూలు

మదనపల్లె, జనవరి 4 ప్రభాతవార్త :

మదనపల్లె డివిజన్ పరిధిలోని మదనపల్లె, తంబళ్లపల్లె, బి.కొత్తకోట, వాల్మీకిపురం ప్రాజెక్టుపరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, మిని అంగన్‌వాడీ కార్యకర్తల ఫోస్టులకు 5న శుక్రవారం ఉదయం 9గంటలకు ఓరిజనల్ సర్టిఫికెట్లు తీసుకొని సబ్‌కలెక్టర్ కార్యాలయానికి రావాలని సిడిపిఓ సుజాత తెలిపారు.

# పేద విద్యార్థులకు రూ.50వేలు వితరణ

మదనపల్లెక్రైం, జనవరి 4 ప్రభాతవార్త :



ఫార్మర్ బిటి కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ స్వర్గీయ కోదండపాణి కుమార్తె విష్ణుప్రియ పేద విద్యార్థుల కోసం వారి తండ్రిపైన రూ.50వేలు ఫిక్సిడ్ డిపాజిట్‌ను వేశారు. ఈ అమౌంటులో వచ్చే వడ్డీ ద్వారా డబ్బులను పేద విద్యార్థులకు వినియోగించాలని తెలిపారు. విష్ణుప్రియ మహిళా డిగ్రీకళాశాలలో కామర్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. అంతేకాకుండా ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు ఆర్థిక బహుమతులు ఇవ్వబడునని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ బహుమతులను ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# జయహో బిసి మహాసభలో పాల్గొన్న బిసి నాయకులు



నిమ్మనపల్లె, జనవరి 4 ప్రభాతవార్త :

విజయవాడలోని టిడిపి కార్యాలయంలో గురువారం జరిగిన బిసి జయహో మహాసభలో నిమ్మనపల్లె మండల బిసి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బిసి సాధికారిక అధ్యక్షులు లక్ష్మన్న మాట్లాడుతూ జిల్లాలో జరిగే బిసి మహాసభలను విజయవంతం చేయాలని నియోజకవర్గ నాయకులకు తెలిపారు.

# తంబళ్లపల్లెలో టీడీపీకి పూర్వ వైభవమే లక్ష్యం

– టీడీపీ నాయకుడు దాసిరిపల్లి జయచంద్రారెడ్డి

తంబళ్లపల్లె, జనవరి 4, ప్రభాతవార్త:



జాతీయ తెదేపా అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, కార్యదర్శి లోకేష్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెదేపాకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెదేపా నాయకుడు ప్రముఖ పారిశ్రామికవవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన తంబళ్లపల్లె మండలంలోని పలు పంచాయతీలలో పర్యటించారు. ఓ ప్రణాళికాబద్ధంగా సీనియర్ తెదేపా నాయకులు, కార్యదర్శులతో ఆత్మీయ కలయితో వారిని పలకరించి భవిష్యత్తు కోసం కలిసి రావాలని కోరారు. కోసువారిపల్లె పంచాయతీ కొప్పలవారిపల్లెలో టీడీపీ సీనియర్ నాయకుడు ఉప్పుతోళ్ల శివ రామన్న గృహంలో జనసేన మండల ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి, కృష్ణమూర్తి, రమణారెడ్డి, అనిగానిపల్లి ఆనందరెడ్డి, మాజీ సర్పంచ్ మాధవరెడ్డిలతో ఆత్మీయ పలకరింపుతో పాటు తెదేపా పునర్జీవం కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో మాజీ మల్లయ్యకొండ ఛైర్మన్ గంగుల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రామంద్ర, పలువురు నాయకులు, కార్యకర్తలకు అండగా నేనుంటానని ధైర్యం చెప్పారు. అధికార పార్టీ మైండ్ గేమ్‌లో తెదేపా నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండగా నేనుంటానని ధైర్యం నూరిపోశారు. తంబళ్లపల్లె పురవీధుల్లో దాసిరిపల్లి జయచంద్రారెడ్డి చేస్తున్న ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఎన్నడూ లేని విధంగా తెదేపా నాయకులు ధైర్యంగా ప్రచారానికి రావడం ప్రజలు సైతం ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం నా జన్మభూమి, నా ప్రాంత ప్రజల అభివృద్ధికి చంద్రబాబు ఆదేశించారని ఆయన ఆదేశాలే శిరోధార్యంగా పార్టీ ఘన విజయంసాధించే వరకు విశ్రమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గిరిధర్‌రెడ్డి, మార్కిరి ఆంజనేయరెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, ఉలవలపల్లి రంగారెడ్డి, బయ్యప్పగారిపల్లి విశ్వనాథరెడ్డి, మగ్గాల భాస్కర్, మైనార్టీ నాయకుడు ఫజులుల్లా, ఎ.అమర్‌నాథ్‌రెడ్డి, టీడీపీ వీరాభిమాని బురకాయలకోట రిజ్వాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ

ఏపి రెడ్డిసంఘం గౌరవ అధ్యక్షులు నారదరెడ్డి పిలుపు

మదనపల్లెక్రైం, జనవరి 4 ప్రభాతవార్త :




అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాలలో ఈనెల 7న నిర్వహించే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఏపి రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు నారధరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవాధ్యక్షులు నారదరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విగ్రహావిష్కరణతో పాటు రెడ్డి ఆత్మీయ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్ మస్తాన్‌రెడ్డి, నాయకులు వెంకటశివారెడ్డి, రాఘవరెడ్డి,లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంపై సంబరాలు

రామసముద్రం, జనవరి 4 ప్రభాతవార్త :



వైఎస్.షర్మిల కాంగ్రెస్‌పార్టీలో చేరడంపై మండలంలోని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో దిగువపేటలో నాయకులు, కార్యకర్తలు స్వట్లు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఖాదర్‌బాషా మాట్లాడుతూ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి రావడం చాలా సంతోసంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని ప్రదానిగా రాహుల్‌గాంధీని చేసుకొంటామన్నారు.కార్యక్రమంలో జిల్లా కిసాన్ మెంబర్ గంగిరెడ్డి, ముబారక్, రసూల్‌సాబ్, ఆదిల్,రెడ్డప్ప,నాయకులు పాల్గొన్నారు.

# ఎస్టీయూ మండల అధ్యక్షులుగా అయూబ్‌ఖాన్

ప్రధాన కార్యదర్శిగా రమాదేవి

రామసముద్రం, జనవరి 4 ప్రభాతవార్త :



రామసముద్రం మండల ఎస్టీయూ నూతన కార్యవర్గ సమావేశం గురువారం జరగింది. ఈ సమావేశానికి ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటామోహన్, ఉపాధ్యక్షులు మధుసూదన్, ఎన్నికల అధికారిగా భాస్కర్‌రెడ్డి, బి.మోహన్‌లు వ్యవహరించారు. నూతన కార్యవర్గం ఎన్నికల్లో మండల అధ్యక్షులుగా అయూబ్‌ఖాన్, ప్రధాన కార్యదర్శిగా రమాదేవి, గౌరవ అధ్యక్షులుగా శివశంకర్‌రెడ్డి, చంగల్రాయచారి, మండల మహిళా కన్వీనర్‌గా కుసుమ, సిపిఎస్ కన్వీనర్‌గా క్రిష్ణమూర్తి, అసోసియేట్ మైనార్టీ కన్వీనర్‌గా సయ్యద్‌బాషా, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీరాములురెడ్డి, కేశవకుమార్, అదనపు ప్రధాన కార్యదర్శులుగా సుబ్బారెడ్డి, సుధాకర్, మండల ఉపాధ్యక్షులుగా తిలక్; క్రిష్ణయ్య, రాధమ్మ, శేషాద్రి, ఆశాజ్యోతి, జిల్లా కౌన్సిలర్లుగా కడియాల మురళి, శంకర్, అనీల్‌కుమార్, మహీదర్‌రావు, మనోహర్, నరసింహులు, ప్రకాస్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, వై.నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. వీరితో పాటు మరో 20మంది కార్యవర్గం ఏర్పాటు చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్టియూ నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరడం శుభపరిణామం

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత్‌తేజ్

పీలేరు, జనవరి 4 ప్రభాతవార్త:



వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరడం శుభపరిణామమని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్‌తేజ గురువారం అన్నారు. షర్మిల జాతీయకాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, యువనేత రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో వైఎస్ఆర్ టిపి పార్టీని విలీనం చేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయాల న్న కీ.శే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కోరికగా ఉండేదన్నారు. రాబోయే 2024 ఎన్నిక ల్లో ఏపి రాజకీయాలలో కాంగ్రెస్‌పార్టీ ముఖ్యపాత్ర వహిస్తుందన్నారు. ఏపి అభి వృద్ధి పథంలో నడవాలంటే కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరారు. రాష్ట్ర విభజన, వైఎస్ మరణానంతరం అనేక కారణాల వల్ల ప్రజలు వైఎస్ఆర్ పార్టీని ఆదరించాల్సి వచ్చిందన్నారు. ఏపిలో ప్రజలకు తిరిగి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని సూచించారు. గతంలో రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్ళి మళ్ళీ ఏపిలో కాంగ్రెస్‌పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు.

# మట్కా బీటర్లు అరెస్ట్

దువ్వూరు, జనవరి 4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మూడిండ్లపల్లె గ్రామంలో మట్కా రాస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.4200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ముందుగా రాబడిన సమాచారంతో వారిని గురువారం తమ సిబ్బందితో దాడులు నిర్వహించి నగదుతో పాటు మట్కా స్లిప్పులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# స్వీపర్లకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

ఏఐటియుసి నాయకులు ధర్నా

పీలేరు, జనవరి 4 ప్రభాతవార్త :




ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని గురువారం ఎంఈఓ కార్యాలయం వద్ద ఏఐటియుసి నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ స్వీపర్లకు పెండింగ్ జీతాలతో పాటు యూనిఫాం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ల వద్ద ప్రభుత్వం నిర్దేశించిన పనిగంటల్లోనే పనులు చేయించుకోవాలని, కొన్ని పాఠశాలల్లో అధిక సమయాన్ని కేటాయిస్తూ పనులు చేయిస్తున్నారన్నారు. స్వీపర్లకు సమానపనికి సమాన జీతం రూ.11,500లు ఇవ్వాలన్నారు. 18నెలలు పాటు రావాల్సిన వేతనాలు చెల్లించకుండా పనులు చేయించుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. అనంతరం స్వీపర్లతో కలసి ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్కావెంటజర్స్, స్వీపర్లు, వర్కర్స్ యూనియన్ నాయకురాలు యశోదా, నీరజమ్మ, వెంకటరత్నమ్మ, పద్మావతి, నూర్‌జాన్, లక్ష్మిదేవి, రాణి, రెడ్డమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఐ చాణిక్యపై ఎస్సి, ఎస్టి కేసు నమోదు చేయాలి

ఆర్ఐ అంటే హడల్...రెవెన్యూలోనూ వనుకే...

ఎస్సి సంఘాల నాయకులు డిమాండ్

పీలేరు, జనవరి 4 ప్రభాతవార్త :



పీలేరు పట్టణ రెవెన్యూ ఆర్ఐ చాణిక్యపై ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఎస్సి సంఘ నాయకులు గురువారం డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మా అనుభవంలో ఉన్న రేగళ్ల గ్రామం శెట్టిపల్లెకు చెందిన గ్రామకంఠం సర్వేనెంబర్ 284/6లో 0.55సెంట్లు భూమిని కూరపర్తివారిపల్లె నివాసి ఇట్లం చంద్రారెడ్డికి స్వాధీనం చేశారన్నారు. ఆర్ఐ చాణిక్య, విఆర్ఓ మునిశ్వర్‌రావు, సర్వేయర్ వినోద్‌ల సహకారంతో గ్రామస్థులు లేనిసమయంలో జేసిబితో భూమిలో కొబ్బరిచెట్లు, గడ్డివాము, ఇటుకలు, బండలను విరగొట్టి ధ్వంసం చేసి దాదాపు రూ.80వేలు నష్ట కలిగించారన్నారు. ఇందుకుగానూ ఆర్ఐపై అట్రాసిటి కేసు నమోదుచేసి మాకు న్యాయం చేయాలని గ్రామస్థులు పీలేరు సబ్‌ఇన్స్‌పెక్టర్ నరసింహులుకు పిర్యాదు చేశారు. ఇక్కడ న్యాయం జరగకపోతే చలో పీలేరుకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన వారిలో మాలమహానాడు రాయలసీమ జిల్లా సహాయ కార్యదర్శి నగిరిమడుగు సుబాష్, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, మాలమహానాడు సీనియర్ నాయకులు గట్టప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్‌కుమార్, గంగయ్య, వెంకటేష్, రెడ్డప్ప, సిద్దయ్య, హేమలత, శ్రీదేవి, కరుణాకర్, నారాయణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# బిసి సదస్సులో రాష్ట్ర బిసి కార్యదర్శి రామ్మూర్తి

పీలేరు, జనవరి 4 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో గురువారం జరిగిన చంద్రబాబునాయుడు అధ్యక్షతన జయహో బిసి కార్యక్రమానికి రాష్ట్ర బిసి కార్యదర్శి పురం రామ్మూర్తి, గాండ్ల విజయకుమార్, జనార్ధన్‌గౌడ్, ఖాదర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ఆదేశాల ప్రకారం పాల్గొన్నామని టిడిపి అధికారంలో ఉన్నప్పుడు బిసిలకు సంక్షేమ పథకాలు అమలు చేసి చేయూతనివ్వడమేకాకుండా చట్టసభల్లో ప్రత్యేక స్థానం కల్పించిందన్నారు. వైసిపి ప్రభుత్వం బిసిలకు తీరని అన్యాయం చేసిందన్నారు. 2024లో టిడిపి నాయకులు,కార్యకర్తలు కష్టపడి సైనికుల్లా పనిచేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని బిసి సోదరులందరూ జయప్రదం చేయాలని కోరారు.

# ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలు

రామసముద్రం, జనవరి 4 ప్రభాతవార్త :



అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలు మండలంలోని చెంబకూరు గ్రామానికి చెందిన రామభక్తులు ఇంటింటికి పంచిపెట్టారు. రామజన్మభూమి అయోధ్యలో నిర్మించిన రామమందిరం నుంచి వచ్చిన అక్షింతలను ఊరేగింపుగా తీసుకెళ్ళి ఇంటింటకి రామభక్తులు పంచి పెట్టారు. ఈ సందర్భంగా రాములవారి చిత్రపటాన్ని ఊరేగిస్తూ కోలాటాలు, భజనలు చేస్తూ పురవీధుల్లో ఊరేగించారురు.కార్యక్రమంలో రామభక్తులు, గ్రామ పెద్దలు, అలయ అర్చకులు పాల్గొన్నారు.

# ములకలచెరువులో ఎమ్మెల్యేచే ఫించన్లు పంపిణీ

ములకలచెరువు, జనవరి 4 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెంచిన ఫించన్లను తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి గురువారం కేజిఎన్ పంక్షన్ కళ్యాణ మండపంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లోనే అన్నారు. ఏ రాష్ట్రంలోనూ రూ.3వేలు పెన్షన్లు ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల ముందు పెన్షన్లను 3వేలకు పెంచుతామని చెప్పిన మాట ప్రకారం ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకొన్నారన్నారు. దేశంలోనే చరిత్ర కలిగిన ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోతారన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మోహన్‌రెడ్డి, ఎంపిపి సాయిలీల, మండల పార్టీ కన్వీనర్ మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ గంట్ల రజని సురేంద్ర, మాజీ సర్పంచ్ రవీంద్రనాథ్‌రెడ్డి, సర్పంచ్ రహమత్‌బీ, వైస్ ఎంపిపి మల్లికార్జున, వైఎస్ఆర్‌సిపి నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధులకు, వికలాంగులకు ఓటర్‌లిస్టుపై అవగాహన సదస్సు

కురబలకోట, జనవరి 4 ప్రభాతవార్త :




కురబలకోట మండలంలోని జడ్పిహైస్కూల్‌లో గురువారం వికలాంగులకు, వృద్దులకు ఓటర్‌లిస్టుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ భీమేశ్వర్‌రావు ఆధ్వర్యంలో జరిగిం ది. 216, 217, 218, 219, 220 నెంబర్లు గల పోలింగ్‌స్టేషన్‌కు సంబంధించిన 80ఏళ్ళ వయస్సు పైబడిన వృద్దులకు, వికలాంగులకు ఓటర్ లిస్టుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ భీమేశ్వర్‌రావు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# పట్రా కులస్తుల ఆత్మీయ సమావేశం జయప్రదం చేయండి

సిద్ధవటం జనవరి 4,ప్రభాతవార్త:



మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ లోని భాకరాపేట,మిట్టుపల్లె, ఒంటిమిట్ట మండలం పట్రపల్లె గ్రామాల్లోని పట్రా కులస్తులను ఈనెల 7వ తేదిన ఖాజీపేటలోని టీటీడీ కళ్యాణ మండపంలో జరిగే పట్రా కులస్తుల ఆత్మీయ సమావేశంకు తరలిరావాలని ఆహ్వాన పత్రికలను ఒంటిమిట్ట దేవస్థానం మాజీ ఛైర్మన్ బొడ్డే సుబ్బనాయుడు,పట్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాస్ నాయుడు,రాష్ట్ర కోశాధికారి సారె రామనాయుడు,పట్ర కుల గ్రామ పెద్దలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు నాయుడు నరసింహులు,ఓబులేసు స్థానిక పట్రా కులస్తులు పాల్గొన్నారు.

# జగన్ పాలనకు చరమగీతం పాడండి

దువ్వూరు, జనవరి 4, ప్రభాతవార్త:



ప్రస్తుత సీఎం జగన్మోహన్‌రెడ్డికి ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని ఆయన పాలనకు చరమ గీతం పాడాలని మైదుకూరు తెదేపా ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో గురువారం బాబూ ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పాలనలో అన్ని వర్గాలపై దాడులు జరుగుతున్నాయని దాడులకు అధికారులు కూడా వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. తెదేపా మేనిఫెస్టోలో ప్రకటించిన వవిదంగా ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీపై గ్యాస్, బడి పిల్లలకు ఏటా రూ.20వేలు తదితర కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, హుసేన్ సాహెబ్, సంజీవ్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

– పుత్తా నరసింహారెడ్డి

పెండ్లిమర్రి, జనవరి 4, ప్రభాతవార్త:



తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సీఎం కావాలని అప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మండలంలోని తుమ్మలూరు గ్రామ పంచాయతీలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పుత్తాకు ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, అన్నమయ్య, రాజారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి,తగరు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

కలికిరి, జనవరి 4, ప్రభాతవార్త:



మండలంలోని పత్తేగడ పంచాయతీ బాలయకుంటవడ్డెపల్లెలో గురువారం యువకుడు అమర్‌నాథ్ (37) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్సై ఎన్.మధుసూదనాచారి తెలిపారు. ఆయన వివరాల మేరకు.. అమర్‌నాథ్ తమ వ్యవసాయ పొలంలో టమోటా పంటకు పలువురి వద్ద అప్పులు తెచ్చాడు. అప్పులు తీర్చడంలో భార్య లావణ్య భర్త అమర్‌నాథ్‌ను నిలదీయడంతో మనస్తాపానికి గురైన అమర్‌నాథ్ తన ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి ఎస్సై రహీముల్లా ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

# దాడి కేసులో ఇద్దరికి జైలుశిక్ష

మదనపల్లెక్రైం, జనవరి 4 ప్రభాతవార్త :

దాడికేసులో ఇద్దరికి 9నెలలు జైలుశిక్ష విధిస్తూ మదనపల్లె ఏజేసిజె కోర్టు న్యాయమూర్తి అసిఫా సుల్తానా గురువారం సాయంత్రం తీర్పు చెప్పారు. ఏపిపి ఉమాదేవి కథనం మేరకు కురబలకోట మండలం చెన్నామర్రిమిట్టకు చెందిన బి.రెడ్డిశేఖర్‌రెడ్డి(35) బి.కొత్తకోట మండలం గట్టు పంచాయతీ శీతివారిపల్లెలోని మామ బార్యపై 2021లో చిన్నరెడ్డప్పసాయంతో రెడ్డిశేఖర్‌రెడ్డి దాడిచేసి, హత్యయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో బి.కొత్తకోటలో పోలీసులు ఇరువురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. బెయిల్‌పై వచ్చిన ఇరువురి కేసును కోర్టు పూర్వాపరాలు విచారించిన పిదప మామపై దాడికి పాల్పడిన అల్లుడు రెడ్డిశేఖర్‌రెడ్డికి 9నెలలు జైలుశిక్ష, రూ.2500 అపరాదం, దాడికి సహకరించిన చిన్నరెడ్డప్పకు 8నెలలు జైలుశిక్ష, రూ.1500 అపరాదం విధిస్తూ మదనపల్లె ఏజేసిజే కోర్టు న్యాయమూర్తి ఆసిఫా సుల్తానా తీర్పు ఇచ్చినట్లు ఏపిపి తెలిపారు.

# ఉద్యోగం కోసం ఉచిత శిక్షణ అవగాహనాసదస్సు

పీలేరు,జనవరి4ప్రబాతవార్త

పీలేరు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఈనెల 6న ఉదయం 10 నుంచి మద్యాహ్నం 2 వరకు నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ, అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగ కల్పన మరియు వ్యవస్థ అభివృద్ది సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈసదస్సు ఉంటుందని చెప్పారు. 10వ తరగతి పాసై ఇంటర్,డి గ్రీ ఆపై చదువులు చదివిన వారు అర్హులు అని వయసు 19 నుంచి 26 సంవ్సరాలలోపు ఉండాలని చెప్పారు. ఎంపికైన నిరుద్యోగ అభ్యర్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ,స్పోకన్ ఇంగ్లీసు, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర వాటి మీద శిక్షణ ఇచ్చి ప్రముఖ కంపెనీలలోఉద్యోగాలను కల్పిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి కల అభ్యర్థులు ఏపీఎం లక్ష్మణరెడ్డిని , శోభన్‌బాబులను సంప్రదించవచ్చునని చెప్పారు.

# రెండు కొత్త బోర్లు వేయించిన సర్పంచి

పీలేరు,జనవరి4ప్రబాతవార్త



పీలేరు సర్పంచి షేక్ జీనత్ షఫి కొత్తపల్లె చెరువు సంపు దగ్గర పంచాయతీ నిధులతో రెం డు బోర్లు వేయించారు. పీలేరు పట్టణంలో రాబోయే వేసవి ది నాలలో ప్రజలు ఇబ్బంది పడ కూడదనే లక్ష్యంతో బోర్లు వేసిన ట్లు ఆమె చెప్పారు. అదేవిధంగ కొత్తపల్లె సమీపంలోని మూడు పాత బోర్లు మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఓ ప్రసాద్, బిల్ కలెక్టర్ కరుణ, ఆర డబ్లుఎస్ శ్రీనివాసులు,ఓబులయ్య,రెడ్డెప్ప, ఎల్లయ్య,రాజా తదితరులు

## ఫైలేరియా నిర్ధారణ రక్తపరీక్షలు చేపడతాం

**– జిల్లా మలేరియా అధికారి బి.వేణుగోపాల్**

**సంబేపల్లె, జనవరి 4, ప్రభాతవార్త:**



జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలం నుంచి రెండు గ్రామాల్లో ఫైలేరియా నిర్ధారణ పరీక్షలను రాత్రి సమయంలో సేకరిస్తున్నట్లు జిల్లా మలేరియా అధికారి బి.వేణుగోపాల్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఫైలేరియా ఎలిమినేషన్ నాన్ ఎండమిక్ ఏరియాలో ఈ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సంబేపల్లిలో 5 టీంలు రాత్రి 8 నుంచి 11 గంటల వరకు 300 మందికి నైట్ బ్లడ్ సర్వే రక్త నమూనాలు సేకరించమన్నారు. రాయచోటి సబ్ యూనిట్ పరిధిలో సంబేపల్లి, దేవపట్ల, చిన్నమండెం, కొత్తపల్లి యండపల్లి, మాధవరం, బోయపల్లి, టి.సుండుపల్లి, సిద్దారెడ్డిగారిపల్లి, మడితాడు గ్రామాల్లో 3వ తేదీ నుంచి 5 వరకు నైట్ బ్లడ్ సర్వే ద్వారా దాదాపు 3వేల మందికి రక్త నమూనాలు సేకరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్‌లో ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్ర, మలేరియా సబ్ యూనిట్ అధికారులు ప్రసాద్ యాదవ్, జయరామయ్య, ఆరోగ్య అధికారులు, జీఎస్ రాణిఖి, సదాశివారెడ్డి, కృష్ణవేణి, రవిశంకర్, వెంకటేష్, మహాబాషా, ఏఎన్ఎంలు వరలక్ష్మీ, పద్మజ, పార్వతమ్మ, ప్రమీల, భాగ్యమోహరున్, ఎంఎల్‌హెచ్‌పీ సబ్రిన్, సాయిలీలా, ఆశాలు పాల్గొన్నారు.

## కందిలో సమగ్ర యాజమాన్యంతో అధిక దిగుబడులు

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 4, ప్రభాతవార్త:**

లక్కిరెడ్డిపల్లె మండలం పరిధిలోని దిన్నెపాడు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు ద్వారా జాతీయ ఆహార భద్రత మిషన్‌లో భాగంగా పొలంబడి కార్యక్రమంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ వీరయ్య, లక్కిరెడ్డిపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు జయరానిలు ముఖ్య అతిథిగా పాల్గొని 20 మంది రైతులను ఎన్నిక చేసి వారికి కందిలో ఎల్ఆర్జీ 105 విత్తన రకంతో పాటు కీలక ఉపకరణాలను సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమాలను మరియు నిర్దిష్ట సమయంలో క్షేత్ర సందర్శనలు సలహాలు ఇచ్చారు. ఎల్ఆర్జీ 105 రకం విత్తనం ఎండు తెగుళులను మరియు వెర్రి తెగులు తట్టుకునే సామర్థ్యం కలిగి ఉందన్నారు. అంతర పంటగా వేసుకోవడంతో పాటు విత్తనం నుంచి పంట కోత వరకు సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించడం వలన అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. కందిలో లోతు దుక్కులు చేసుకోవడం వలన లోపల ఉండే గట్టి పొరలు చేదించబడి నీరు భూమి లోపల పరలోకం వలన పోషకాలను మరియు తేమను పంటకు అందించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి చైతన్య పవన్‌కుమార్, బీటీఎం, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 3వేల పెన్షన్ ఇచ్చి మాట నిలుపుకున్న సిఎం జగన్

**ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి**

**పెద్దమండ్యం జనవరి 4 ప్రభాతవార్త**



గతెన్నికల్లో వృద్దులకు 3వేలపెంక్షన్ ఇస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మాటనిలుపుకున్నారని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అవ్వాతాతలకు 3వేలపెంక్షన్‌ను అట్టహాసంగా పండుగవాతావరణంలో పంపిణీ చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సింగల్‌విండో అద్యక్ష్యులు కలిచెర్లసుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈదర్భంగా వారుమాట్లాడుతూ ప్రజలకుమేలుచేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూగ్రామాల్లో పర్యటించి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ప్రతిగ్రామానికిరోడ్లు వేశామన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రతికుటుంబానికి మంచిజరిగివుంటే మళ్ళీజగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీపీరమ్మ, ఎంపిపి పూర్ణచంద్రికారమేష్, మండలస్థాయి అధికారులు, తాసీల్దార్‌రాము, ఎంపిడివోశ్రీధర్, సర్పంచ్‌లు బాషా, కంటివిశ్వనాథ, విశ్వనాథ, తిరుపాలు నాయక్, బయ్యారెడ్డి, చాంద్‌బాషా, సాంబశివాడ్డే, రెడ్డెప్పరెడ్డి, ఎంపిటీసీలు జయరాం, చంద్రా, నాయకులు కేశవ కోసూరి, కోఆప్షన్ ఖాదర్‌వల్లి, మాజీఎంపిపి ప్రసాద్‌రెడ్డి, వాటర్ షెడ్‌చేర్మెన్ ఖాదర్‌బేగ, కోఆప్షన్ ఖాదర్‌వల్లి, ఈవోఆర్డీజనార్ధన, మెకానిక్‌రెడ్డీఖాన్, ఆలీ, నాయకులు, కార్యకర్తలు, సచివాలయసిబ్బంది, షమీ, సీనియర్ అసిస్టెంట నాగేంద్రవరప్రసాద్, టైపిస్ట్‌చంద్ర, వెలుగుసిబ్బంది, పెంక్షన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## అంధులకు అక్షరజ్ఞానాన్ని ప్రసాదించిన మహనీయుడు లూయిస్‌బ్రెయిలీ

**వేంపల్లె, జనవరి 4, ప్రభాతవార్త ః**



ప్రపంచంలోని అంధులకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన మహనీయుడు లూయిస్‌బ్రెయిలీ అని వేంపల్లె ఎంఈవో స్టాలిన్‌ఐజాక్ అన్నారు. వేంపల్లెలోని భవిత దివ్యాంగుల విద్యావనరుల కేంద్రంలో గురువారం బ్రెయిలీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరళపద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్న ఘనుడు బ్రెయిలీ అన్నారు. విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఈఆర్టీ యశోద, సుజాత, సీజీవీ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌నగర్‌లో వైభవంగా సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు



**రాజంపేట అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త**

రాజంపేట పట్టణం రామ్‌నగర్‌లో వెలసిన శ్రీ షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. తెల్లవారుజామునే బాబాకు అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం పుష్పాభిషేకం ఘనంగా జరిగింది. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి ఆలయంలో ఒంకారనాథం, శివలింగం ఆకృతిలో మహిళలు దీపాలు వెలిగించి పూజల్లో పాల్గొన్నారు. బాబాను తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి చెంగల్‌రాయుడు, ఆలయ ఛైర్మన్ డాక్టర్ సుధాకర్, టి.సంజీవరావు, టి.లక్ష్మీనారాయణ, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలన జనరంజక పాలన

**పులివెందుల రూరల్, జనవరి 4, ప్రభాతవార్త ః**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన జనరంజక పాలన అని మండల కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు కోగటం వెంకట బయపురెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి, తదితరులు పేర్కొన్నారు. గురువారం వేముల వెలుగు కార్యాలయంలో ఎంపీడీవో విజయరాఘవరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ప్రభుత్వం పెంచిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక రూ.3వేలు చొప్పున లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలో కొత్తగా 144మంది లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు అయ్యాయన్నారు.

## స్కౌట్ శిక్షణతో విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందుతాయి

**గాలివీడు, జనవరి 4(ప్రభాతవార్త):**



స్కౌట్ శిక్షణతో విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి, అంకితభావం, ధైర్యసాహసాలు పెంపొందుతాయని జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ నర్సింహారెడ్డి తెలిపారు. గురువారం గాలివీడు మండల కేంద్రంలోని బాలురు, బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల, గాండ్లపల్లె, నూలివీడు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన యూనిట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్, అన్ఎయిడెడ్ పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కమిషనర్, డీఈఓ ప్రధానోపాధ్యాయులను ఆదేశించడం జరిగిందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ గల విద్యార్థులకు విద్య, ఉద్యోగ అవకాశాలలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తగిన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగరాజ, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, ప్రధానోపాధ్యాయులు మొహిద్దీన్‌బాషా, పీడీలు గంగరాజు, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఆడశిశువును కాపాడుదాం - సృష్టిని రక్షిద్దాం

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ కొండయ్య**

**రాయచోటి, జనవరి 04, ప్రభాత వార్త :**



ఆడ శిశువును కాపాడుదాం – సృష్టిని రక్షిద్దాం అని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొండయ్య అన్నారు. శ్రీసాయి ఇంజనీరింగ్ కాలేజ్‌లో గురువారం జిల్లాలోని ప్రభుత్వ వైద్యులు, స్కాన్ సెంటర్ల వైద్యులు మరియు వివిధ శాఖల అనుబంధ జిల్లా అధికారులకు ఒక రోజు గర్భస్థ పిండ నిర్ధారణ పై కెపాసిటి బిల్డింగ్ శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిదిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ ను గర్బవతిగా ఉన్నప్పుడు తీయిస్తే ఆమెకు ఏమైనా గర్భస్థ పిండ సమస్యలు ఉన్నాయోమో తెలుసుకోవడానికి మాత్రమే ఉపయోగించాలని లింగ నిర్ధరణ, భ్రూణ హత్యలకు వాడరాదని తెలిపారు. పిసిపియన్ డిటి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని తెలిపారు. ఐ,యంఏ అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ స్కాన్ కేంద్రాన్ని నిర్వహించే వారందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అనైతికముగా కేంద్రాలు నిర్వహించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో రాయచోటి ఏరియా ఆసుపత్రి స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ కోటేశ్వరి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జారీర్ హుస్సేన్, డ్రగ్ ఇన్స్పెక్టర్ జయరాం, స్వచ్చంద సేవా సంస్థలు పోర్డ్ పౌండేషన్ ప్రతినిధి లలిత, ప్రజా చైతన్య సంస్థ ప్రతినిధి చెన్నారెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్స్ బలరామరాజు, మహమ్మద్ రఫీ, ఉషా, సుగుణ, సిహెచ్ఓ రామక్రిష్ణ యాదవ్, ఆరోగ్య పర్యవేక్షకులు వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోవు దైవ స్వరూపం

**ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**



**రాయచోటి, జనవరి 04, ప్రభాత వార్త :**

గోవు దైవ స్వరూపమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నా రు. రాయచోటి మున్సిపల్ పరిధిలోని ఎగువ అబ్బవరం లో తిమ్మనేని సోదరులు ఎపీపీ జగన్‌మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డిల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గోశాలను జెడ్పీ మాజీ ఛైర్మన్ దేవనాథరెడ్డి తో కలసి ఏంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవులను కాపాడాలని నిత్యం వాటిని పూజించాలని వాటి నుండి లభించే పాల పదార్థాలు పోషకాల సమాహారమని గోమూత్రం కూడా అత్యంత పవిత్రమైనదన్నారు. ఎగువ అబ్బవరం ప్రాంతం, చుట్టుప్రక్కల పల్లెల్లో ఇళ్ల వద్ద గోవుల పెంపకానికి సౌకర్యాలు లేని పాడి రైతుల కోసమే సౌకర్యాలతో కూడిన షెడ్డు కట్టించడం, పశుగ్రాసాన్ని సరఫరా చేయడం తదితర సేవలను చేపట్టిన తిమ్మసాని సోదరుల సేవాభావం అభినందనీయం, ఆదర్శనీయం, అ న్నారు. ఈ కార్యక్రమంమలో పశుసంవర్ధక శాఖ డిడి గుణశేఖర్ ఫిళ్ళై, ఏడీ శివారెడ్డి, కౌన్సిలర్ చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, పొదలపల్లె గోపాల్ రెడ్డి, నాగన్న, సహదేవ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా పెన్షన్లు పంపిణీ



**పీలేరు, జనవరి 4 ప్రభాతవార్త**

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా పెన్షన్లు అందజేస్తున్నట్లు పీలేరు ఎమ్మెల్యే చింతలరామచంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిసత్ కార్యాలయంలో కొత్తగా పింఛన్లు మంజూరైన కలికిరి, కలకడ మండలాల వారికి పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్లు నెలకు జనవరి నుంచి రూ.3వేల చొప్పున వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే చేరుస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రానికి మళ్లీ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలన్నారు. పొరపాటున ప్రభుత్వం మారితే సంక్షేమ పథకాలు పూర్తిగా రద్దు అవుతాయని అలాగే వాలంటరీ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ కూడా చంద్రబాబు రద్దు చేస్తాడని చెప్పారు. ప్రజలు తెదేపా మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు నూర్జహాన్, శ్రీదేవి, జడ్పీటీసీలు పద్మజా, హారిక మండల కన్వీనర్ కమలాకరరెడ్డి, రమేష్‌రెడ్డి ఎంపీటీసీలు, సర్పంచిలు, వాలంటీర్లు, గృహసారదులు, వార్డు సభ్యులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు తువ్వపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**కేవీపల్లె, జనవరి4ప్రభాతవార్త**

మండల పరిదిలోని తువ్వపల్లె గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండో విడత కార్యక్రమం జరుగుతుందని కేవీపల్లె ఎంపీడీఓ తెలిపారు. ఈకార్యక్రమాన్ని ఆరోగ్య సురక్ష సీఈఓ పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. రెగులర్ డాక్టర్లతో పాటు ప్రత్యేక కంటి వైద్యనిపుణులు హాజరు అవుతారని ,దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారికి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రెపర్ చేయడం జరుగుతుందన్నారు.

## ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన జగన్‌రెడ్డి

**నేతలు వైసిపికి గుడ్‌బై : టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌రాజు**

**రాజంపేట అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త**



ఒక్క ఛాన్స్‌తో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయారని తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. పార్టీ నేతల్లో కూడా పార్టీ అధినేత పట్ల విశ్వాసం సన్నగిల్లిపోవడం వల్లే పార్టీకి గుడ్‌బై చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు. కేవలం స్వార్థ రాజకీయాల కోసం తప్ప ప్రజలకు సేవ చేసే ఉద్దేశ్యం జగన్‌కు లేదన్నారు. చెప్పేదొకటి చేసేదొకటి అని ధ్వజమెత్తారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి నేతలకు కనీస గౌరవం కూడా లేకుండా చేయడమేగాకుండా నేతల పట్ల అహంకార దోరణితో వ్యవహరించడం వల్లే పార్టీని వీడుతున్నారని పేర్కొన్నారు. 38 మంది వైసిపి ఎమ్మెల్యేలు సొంత నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా లేమని చెప్పడం శోచణీయమన్నారు. ప్రజలకు ఏమి చేయలేకపోవడం వల్లే వారు నిస్సహాయ పరిస్థితిని వ్యక్తం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఓటమి భయంతోనే జగన్‌మోహన్‌రెడ్డి ఇష్టమొచ్చినట్లు అభ్యర్థులను ఇతర నియోజకవర్గాలకు మార్చడం, బలహీనవర్గాల ప్రజాప్రతినిధులకు టిక్కెట్లు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. జగన్‌రెడ్డిని నమ్ముకుంటే రాజకీయంగా నష్టపోతామని నిర్ణయానికి రావడం వల్లే ముఖ్యమైన నేతలంతా ఇతర పార్టీల వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చి రాష్ట్రం పదేళ్ల వెనక్కి పోయేలా చేసిందని, దీన్ని ఎవరు సహించలేకపోతున్నారని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో పాటు పార్టీ నేతల్లో కూడా విశ్వాసం కోల్పోయిన నేతగా జగన్ నిలిచిపోయారని విమర్శించారు. ఒక పార్టీ నాయకునిగా నేతల్లో విశ్వాసం నింపలేకపోయారని, ఫలితంగానే పార్టీ ఓటమి ఖాయం చేసుకుందని చెప్పారు. ప్రజలు జగన్ సర్కార్‌కు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## నందలూరులో 7న శ్రీరామ శోభాయాత్ర

**నందలూరు, జనవరి 4 ప్రభాతవార్త**



జనవరి 22న అయోధ్యలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న శ్రీరామ శోభాయాత్రలో భాగంగా నందలూరులో ఈనెల 7న హిందూ చైతన్యవేదిక, శ్రీరామ సేవాసమితుల ఆధ్వర్యంలో అయోధ్యరామయ్య శోభాయాత్ర నిర్వహించబడుతుంది. ఈ శోభాయాత్ర నాగిరెడ్డిపల్లె ఎర్రచెరువుకట్ట మీద ఉన్న అభయాంజనేయస్వామి గుడి నుండి నందలూరు శ్రీసౌమ్యనాథస్వామి దేవాలయం వరకు ప్రధాన వీధులగుండా సాగుతోంది. ఈ కార్యక్రమం అంగరంగవైభవంగా రకరకాల సాంస్కృతిక కార క్రమాలతో మొదలవుతుంది. పిల్లల సీతారామలక్ష్మణ, హనుమంత వేషదారణలతో కూడా జరుగుతోంది. ఉదయం 8.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటి గంట వరకు శ్రీ సౌమ్యనాథస్వామి దేవాలయం వద్ద ముగుస్తుంది. ఈ కార్యక్ర మంలో ఉదయం ప్రారంభ స్థలంలో అల్పాహారం, మధ్యాహ్నం ముగింపు స్థానం లో అన్నప్రసాద వితరణ కూడా ఉంటుంది. కాబట్టి ప్రతి హిందూ ఇంటినుండి శ్రీరామ భక్తులు, మహిళలు, పిల్లలు తదితరులు కలిసి పాల్గొని సీతారాముల అనుగ్రహం పొందాలని కోరుతున్నాం.

## నగరవనాన్ని పరిశీలించిన జిల్లా అటవీ అధికారి, ఆకేపాటి

**రాజంపేట అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త**



రాజంపేట – రాయచోటి ఘాట్‌రోడ్డులోని ఎస్ఆర్‌పాలెం వద్ద ఏర్పాటు చేసిన నగరవనాన్ని జిల్లా అటవీ అధికారి వివేక్‌తో కలిసి జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి గురువారం పరిశీలించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి తెలుసుకున్నారు. నర్సరి, పర్యాటకులు వస్తే సేదతీరేందుకు ఏర్పాటు చేసిన వాటిని పరిశీలించారు. వీరివెంట రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, చొప్పా యల్లారెడ్డి, మర్రి రవి, డీలర్ సుబ్బరామిరెడ్డి, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే 3 వేలు పింఛను ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్ర

**ఎమ్మెల్యే మేడా, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి**

**రాజంపేట అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త**



దేశంలో ఏ రాష్ట్రంలోను 3 వేలు పింఛను ఇవ్వడం లేదని, ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రమే 3వేలు పింఛను ఇస్తుందని, దేశానికే ఇది ఆదర్శమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి అధ్యతన 3 వేల పింఛను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నందలూరు మండలంలో కూడా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ కుటుంబం మనసున్న కుటుంబమని, పేదవారు తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారని పేర్కొన్నారు. జగనన్న వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి అవినీతి లేకుండా పింఛనుదారుల ఇళ్లవద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి సర్కార్‌ను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్‌లు కూండ్ల వెంకటరమణారెడ్డి, సనిశెట్టి నవీన్‌కుమార్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సరస్వతి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు శేఖర్‌రెడ్డి, ఎంపిటిసి మధు పాల్గొన్నారు. నందలూరులో మండలపార్టీ అధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డి, మండల వైసిపి నేత బివి సుబ్బారెడ్డి, లేబాకు నరసయ్య, ఆర్ముగం విశ్వనాథ్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక వాలింటీర్‌గా సేవ చేయడమే యన్‌యస్‌యస్ క్యాంపు ముఖ్య ఉద్దేశ్యం

**ఎంపీడీఓ మల్లీశ్వరి**

**వీరబల్లి, జనవరి04, ప్రభాత వార్త :**



విద్యార్థులు విద్యార్థి దశ నుండే సేవ చేసే గుణం అలవాటు చేసుకుంటే సమాజం పట్ల బాధ్యతగా ఉంటారని ఎంపీడీఓ మల్లీశ్వరి తెలిపారు. గురువవారం వీరబల్లిలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ అవగాహన కార్యక్రమము కళాశాల ప్రిన్సిపాల్ రఘురామయ్య ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంపు వలన ప్రతి విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతలు గుర్తు చేస్తుందని తెలిపారు. అందరూ ఎన్ఎస్ఎస్ క్యాంపులో విద్యార్థులు అందరూ పాల్గొనాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రఘురామయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో సమూజ సేవ అలవాటు చేసుకోవడం వల్ల విద్యార్థుల్లో ప్రతిభ సామర్థ్యాలు పెరుగుతాయని ప్రజల మధ్య ఉండే తార తమ్యాలు అస మానతలు, సమస్యలు అవగాహనకు వస్తాయని దీనివల్ల జీవితంలో మంచి పౌరుడిగా సమస్యలకు పరిష్కారం కనుగోనే విధంగా అవకాశం లభిస్తుందని పమస్యలకు పరిష్కారం కనుగొనే విధంగా అవకాశం లభిస్తుందని తెలియజేశారు. అనంతరం యూనిట్ ప్రోగ్రామ్ అధికారి శ్యాం సుందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ సేవా పథకంలో వాలంటరీగా నమోదు కావడం వల్ల సమాజంలో విపత్కర పరిస్థిలు ఎదురైనప్పుడు తమ వంతు బాధ్యతగా వరదలు, తుఫాన్‌లు భూకంపాలు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అందులో పాల్గొని బాధితులకు బరోసా ఇచ్చి సహాయాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంమలో వీరబల్లి మండల సీనియర్ నాయకుడు గాలివీటి ధర్మారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టేట్ స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్‌గా కేశవరెడ్డికి ఘన సన్మానం

**బద్వేలు రూరల్, జనవరి4( ప్రభాతవార్త):**



స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన గాజులపల్లె కేశవరెడ్డిని గురువారం గౌరిసాయి బార్ అండ్ రెస్టారెంట్ యజమాని బ్రహ్మదేవుని య ర్రంరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ , పబ్బతి సత్యనారాయణ, తుమ్మల పెంట సుధాకర్ , పుల్లయ్యలతో పాటు పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలు వేసి వారికి స్వీట్ తినిపించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీలో కేశవరెడ్డి చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఈ పదవిని ఇవ్వడం సంతోషకరమన్నారు. ఆయన ఇలాంటి మరెన్నో పదవులు పొంది ప్రజలకు సేవలందించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పంగా చెన్నక్రిష్ణారెడ్డి, పలువురు నాయకులు కేశవరెడ్డిని సత్కరించి అభినందనలు తెలిపారు.

## అనాధ వృద్ధులకు వస్త్రాలు, పండ్లు, భోజనం వితరణ

**మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి సేవలు అభినందనీయం**

**యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్**

**బద్వేలు రూరల్, జనవరి 04 ప్రభాతవార్త :**



సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముందస్తుగా మున్సిపల్ వైస్ ఛైర్మెన్ యర్రగొల్ల గోపాలస్వామి, సతీమణి లక్షుమ్మ, కుమార్తె కళ్యాణి జన్మదినోత్సవం పురస్కరించుకొని గురువారం పట్టణంలోని తెలుగు గంగకాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలో ఉండే అనాథ వృద్ధులకు చీరెలు, లంగాలు, పంచలు, టవళ్ల పాటు రుచికరమైన భోజనం, పండ్లు వితరణ కార్యక్రమాన్ని యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్, సంటెయ్య యాదవ్, జయరాం యాదవ్, బిజివేముల రమణారెడ్డి, చరణ్, శివ రామక్రిష్ణయ్య, హరి వితరణ చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్, మరికొందరు మాట్లాడుతూ నిరుపేదలకు చేయూతనివ్వడంలో గోపాలస్వామి, సేవలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో అనేక నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచివారికి అవసరమైన అనేక రకాల సేవలు చేయడంతో పాటు బద్వేలు ప్రాంతంలో నిరుపేదలకు సేవ చేయడంలో వారి సేవలకు అంతులేదన్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ ముందస్తుగా వారి కుమార్తె జన్మదినం సందర్భంగా ఆసరా కోల్పోయిన అనాథలకు పండ్లు, బోజనాలు ఏర్పాటుచేసి తన మానవత్వాన్ని చాటుకోవడం సంతోషకరమన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, వారి కుమార్తె ఇలాంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అనేక కారణలతో ఆసరా కోల్పోయి నిరాశ్రయుల ఆశ్రమాన్ని ఆశ్రయించిన అనాధ వృద్ధులకు సంక్రాంతి పండుగ రోజు ప్రతి ఒక్కరూ కొత్త వస్త్రాలు ధరించి అందరి మాదిరే ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వృద్ధులందరికీ తమ కుమార్తె జన్మ దినోత్సవం పురస్కరించుకొని వస్త్రాలను అందజేయడం తమకు ఎంతో ఆనందదాయకంగా ఉందని గోపాల స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్, బాలస్వామి పాల్గొన్నారు.

## వెల్లటూరులో రేషన్ పరిశీలించిన జేసీ

**పెండ్లిమర్రి, జనవరి 4, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలంలోని వెల్లటూరు గ్రామంలో గురువారం రేషన్ పంపిణీని జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ పంపిణీ సక్రమంగా జరగాలని తూకాల్లో తేడా లేకుండా చూడాలని రేషన్ డీలరు, సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్‌రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాలో పలువురు యస్‌ఐలు బదిలీ

**రాయచోటి, జనవరి04, ప్రభాత వార్త :**

అన్నమయ్య జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లో పని చేస్తున్న ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ కృష్ణారావు ఉత్తర్వులు ఇచ్చారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. 1. సుండుపల్లె ఎస్ఐ బి, రామక్రిష్ణారెడ్డి అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ, 2. కడప1వ పట్టణ ఎస్ఐ జి.మదుసూదన్‌రెడ్డి సుండుపల్లె ఎస్ఐగా బదిలీ, 3.సంబేపల్లె ఎస్ఐ ఎస్ఎండీ షరీఫ్ అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ, 4.నిమ్మనపల్లె ఎస్ఐ పి. రామకృష్ణ సంబేపల్లె ఎస్ఐగా బదిలీ, 5. మదనపల్లె 2వ పట్టణ ఎస్ఐ సి లోకేష్ రెడ్డి తంబళ్లపల్లె ఎస్ఐగా బదిలీ, 6. ములకలచెరువు ఎస్ఐ, యస్, గాయత్రి అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్ డిసిఆర్బీ ఎస్ఐగా బదిలీ, 7. రాజంపేట అర్బన్ ఎస్ఐ వి.లక్ష్మీప్రసాద్ రెడ్డి ని రామాపురం ఎస్ఐగా బదిలీ, 8. ముదివీడు ఎస్ఐ ఎస్ ముబీనా తాజ్ రాయచోటి అర్బన్ ఎస్ఐగా బదిలీ, 9. అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న ఎస్ఐ పి మల్లికార్జున రెడ్డి, ముదివీడు ఎస్ఐగా బదిలీ, 10. రాయచోటి అర్బన్ ఎస్ఐ జె. నరసింహారెడ్డి ని అన్నమయ్య జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐగా బదిలీ, 11. గాలివీడు ఎస్ఐ బివి శివకుమార్ అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



**పీలేరు, జనవరి4ప్రభాతవార్త**

అంటువ్యాధులు ప్రబలకుండా చేతులు సబ్బుతో రుద్ది కడిగితే ఆదిలోనే అడ్డుకట్ట వేయవచ్చునని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం బాలికల గురుకుల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చలిగాలిలో పిల్లలు ఎక్కువగా ఉండరాదని, కాచి వడబోసి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. తాజా ఆహారం తీసుకోవాలన్నారు. అధిక చల్లని పదార్థాలు ఇనరాదని దోమకాటు నుంచి రక్షించుకోవాలని, మాస్కు విదిగా ధరించాలని చెప్పారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థినులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లోకేశ్వరి, హెచ్ఇ కొండయ్య, సబ్‌యూనిట్‌అధికారి విద్యాసాగర్, శ్రీనివాసులు, కుసుమ, పాముస్నీసా, లావణ్య ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## 13వ వార్డులో పింఛన్‌లు పంపిణి చేసిన కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా

**ప్రొద్దుటూరు, జనవరి 4, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష గురువారం పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట మేరకు 3వేలు వరకు పెంచారని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి కల సహకారం చేసేందఉకు ఇళ్ల నిర్మాణం చేపట్టిన సంగతి తెలిసిందే అన్నారు. అందులో భాగంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేశామని త్వరలో పూర్తి చేయిస్తామని ప్రజలకు వివరించారు. వికలాంగుల పెన్షన్ ధరఖాస్తు చేసుకోవడానికి సదరం స్లాట్స్ ఓపన్ అయ్యాయని ఈ సంధర్భంగా ప్రజలకు తెలియజేశారు. వార్డులో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.